JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 290 09 మంగళవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# విశ్వగురు అంటూ ప్రజలపై ధరల భారం మోపుతున్న మోదీ



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జనసైన్యం సిటి

కేంద్రంలోని ఎన్డీఏ నేతృత్వ బీజేపీ ప్రభుత్వం పెంచిన ఎల్పీజీ గ్యాస్ ధరలకు నిరసనగా నేడు కరీంనగర్‌లోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన, వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. ఖాళీ సిలిండర్లతో, బీజేపీ వ్యతిరేక నినాదాల ప్లకార్డులతో రోడ్డుపై కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ కాంగ్రెస్ నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ మాట్లాడారు: గత నెల రోజులుగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలంపైన రక్షకట్టినట్లుగా విపరీతమైన ధరలను పెంచుతూ పరిస్థితులను మనం చూస్తున్నాము.. పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు నిన్న ఎల్పిజి గ్యాస్ ధర ఒకేసారి 29 రూపాయలు పెంచి పేద ప్రజలపై భారం మోపుతున్న నరేంద్ర మోడీ సర్కారుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పిలుపుమేరకు వారు మొదటి నుండి చెబుతున్నట్లుగా ఈ ఎన్నికల తర్వాత నరేంద్ర మోడీ దేశ ప్రజలపై ధరల పెంపు భారం మోపబోతున్నారని దేశ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ మోసపూరిత కేంద్ర ప్రభుత్వంపై మనమందరం పోరాడటానికి సిద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీ గారు హెచ్చరించినట్లుగానే ఎన్నికలు మోయగానే ఇప్పుడు ఇంధన ధరలు పెంచి వాటి ప్రభావం నిత్యవసరాలు పై పడటంతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు, ఒకవైపు నరేంద్ర మోడీ నేను విశ్వగురు అని ఇది వికసిత భారత్ అని ప్రచారం చేసుకుంటూనే ఈ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని అంటగడుతూ రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈ ధరలను దించేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఇట్టి పరిస్థితుల్లోనూ మోడీ సర్కార్ కు బుద్ధి వచ్చే విధంగా మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.ప్రతి విషయంలో ఈ రాష్టంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు తమ నోరు విప్పాలని డిమాండ్ చేస్తున్నాము పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై విపరీతమైన భారం పడుతుంటే మీరు నోరు విప్పకుంటే మంచిది కాదని ఇక్కడున్న కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులుతో పాటు రాష్టంలో ఉన్న ఎంపీలు ఏం పీకుతున్నారు అని ప్రశ్నిస్తున్నాం, ప్రతి విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసే మీరు ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారని, ఇప్పటికైనా ప్రజలు మిమ్మల్ని క్షమించాలంటే మీ నోరు విప్పాలని మోడీ అమిత్ షా ధరలను ఎందుకు పెంచుతున్నారని ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారని మేము బయట తిరగలేని పరిస్థితి ఉందని ఈ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రశ్నిస్తారా లేక చేతకాని దద్దమ్మలుగా మిగిలిపోతారా తేల్చుకోవాలని ఈ సందర్భంగా బిజెపి నేతలను ప్రశ్నిస్తున్నాము అని అన్నారు. "మోదీ ప్రభుత్వం పేదోడి పొట్ట కొడుతోంది. 2014లో 400 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు 1200 దాటింది. సబ్సిడీ ఎత్తేసి ఉజ్వల పథకాన్ని ఉత్త పథకంగా మార్చారు. గ్యాస్ నింపుకునే స్థోమత లేక మళ్లీ మహిళలు కట్టెల పొయ్యిల వైపు చూస్తున్నారు. ఇదేనా మీరు తెచ్చిన 'అచ్చే దిన్'? వంటింట్లో మంట పెట్టిన బీజేపీని గద్దె దించే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదు. కేంద్రం వెంటనే ధరలు తగ్గించి పాత సబ్సిడీని పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజాగ్రహం తప్పదు అని హెచ్చరించారు.కార్యక్రమం అనంతరం రాష్ట్ర పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఈ విషయాన్నీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ గారికి రాసిన వినతి పత్రం ను కార్యాలయంలో అందజేయడం జరిగిందిఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్, మల్లికార్జున రాజేందర్,పులి ఆంజనేయులు గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకుల నరసయ్య, మడుపు మోహన్,పర్వతం మల్లేశం, గంట శ్రీనివాస్ కళ్యాణి, పడాల అజయ్ గౌడ్, భాస్కర్ నాయక్, వెన్నం రజిత రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ రహమాన్, అమీర్, భగవాన్ దాస్, వాయినాల సత్యనారాయణ, బండి శరణ్య, సత్తినేని శ్రీకాంత్, షబానా మహమ్మద్, వీర దేవేందర్, సిరిపురం లావణ్య నాగ ప్రసాద్, అస్తపురం తిరుమల, జల్లోజు శ్రీనివాస్, బత్తిని చంద్రయ్య గౌడ్, మాదాసు శ్రీనివాస్, వజీర్, వసీం, శిల్ప, వేముల పుష్పలత, వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, శ్రీరాముల రమేష్, నెల్లి నరేష్, సుదర్శన్, వహాబ్, పొన్నం మధు, పెంట శేఖర్, గోపు మల్లారెడ్డి, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హైమద్, మూల జైపాల్, నాగుల సతీష్, దండు రవీందర్, రామిడి తిరుపతి, సలీమ్ ఉద్దీన్, చింతల కిషన్, శారద, ఎలగందుల మునీందర్,ఈశ్వరి, ఇమామ్, కలిముద్దీన్, కాసెట్టి శ్రీనివాస్, కొట్టే ప్రభాకర్, బొబ్బిలి విక్టర్, గడప శ్రీనివాస్, అందే శంకర్, ఇమ్రాన్, ఊకంటి రవీందర్ రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, జీడి రమేష్, జ్యోతి రెడ్డి, హసీనా, హర్ష మల్లేశం, వేల్పులవెంకటేష్, పోరండ్ల రమేష్, ములకల కవిత, కోడూరు రవీందర్ గౌడ్, కర్రె పావని, మీసా రమాదేవి, కొల గాని అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు




మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

జనసైన్యం సిటి


రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదు. మా ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా మద్దతు ధరతో పాటు అర్హులైన రైతులకు రూ. 500 బోనస్ అందిస్తూ నిరంతరాయంగా ధాన్యం సేకరిస్తోంది. మేం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా నెరవేర్చేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. జిల్లా యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎక్కడా రైతులకు ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరుపుతోంది. రాజకీయ విమర్శల కోసం వాస్తవాలను మరుగున పరచడం మీకు తగదు హరీష్ రావు . హరీష్ గారూ... 2014, 2018 ఎన్నికల ముందు మీరిచ్చిన మేనిఫెస్టోలను ఒక్కసారి పరిశీలించండి. అందులో ఎన్ని హామీలను నెరవేర్చారో చెప్పండి..? రైతుబంధుకు మేం ఎగనామం పెట్టలేదు, అర్హులైన ప్రతి రైతుకూ 'రైతు భరోసా'ను పారదర్శకంగా అందించేందుకు కసరత్తు చేస్తున్నాం. వ్యవసాయానికి మరింత నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ ను అందించాలనే సంకల్పంతోనే 'రైతు డిస్కం'కు శ్రీకారం చుట్టాం తప్ప రైతులకు ఉచిత కరెంట్ ను నిలిపేయడానికి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంది. రైతుల మేలు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలపై ఇలాంటి అపోహలు, అసత్య ప్రచారాలు చేయడం బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా మీకు తగదు హరీష్ రావు గారూ. సింగరేణిపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోండి హరీష్ రావు గారు... కొంచెం స్టడీ చేసి మాట్లాడితే బాగుంటుంది. 2014లో అప్పటి TBGKS గౌరవ అధ్యక్షురాలు, కవిత , అప్పటి BRS ప్రభుత్వం కేంద్రము తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక, ప్రభుత్వ రంగ వ్యతిరేక M M D R చట్టానికి మద్దతు తెలిపింది నిజం కాదా? బొగ్గు గనుల వేలం ప్రక్రియలో రాజజూ పాల్గొనకుండా అడ్డంకులు సృష్టించి, మీ పార్టీకి అనుకూలమైన ప్రైవేట్ సంస్థలు, బినామీలకు బ్లాకులు వెళ్లే పరిస్థితులు కల్పించింది మీ ప్రభుత్వం కాదా? దాని ఫలితంగానే కోయగూడెం బ్లాక్- III, సత్తుపల్లి బ్లాక్- III వంటి విలువైన బొగ్గు గనులు సింగరేణికి దక్కకుండా పోయాయి. దీనివల్ల భవిష్యత్తులో సంస్థకు రూ.2000 కోట్ల రూపాయల ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ నష్టానికి బాధ్యత ఎవరిది...? మీ 10 సంవత్సరాల పాలనలో సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బొగ్గు, విద్యుత్ బకాయిలు, దాదాపు రూ.40 వేల కోట్ల రూపాయలు చెల్లించకుండా సంస్థపై ఆర్థిక భారం మోపింది మీ ప్రభుత్వమే కాదా..? శ్రీరాంపూర్ సభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రకటించిన ఈ కింది హామీలు ఏమయ్యాయి... వీటిల్లో ఎన్ని అమలు చేశారో చెప్పండి.10,000 నూతన కార్మిక క్వార్టర్లు, కొత్త బొగ్గు గనుల ప్రారంభం, మారు పేర్ల మార్పు సమస్య పరిష్కారం, డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 35 నుండి 40 సంవత్సరాలకు పెంపు. కార్మిక సంక్షేమానికి ప్రత్యేక చర్యలు మీ హయాంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో O B టెండర్లు మీ లీడర్ల కి ఇచ్చింది నిజం కాదా ?? ఇప్పుడు ఉన్న మెజారిటీ వాదీ, కాంట్రాక్టర్లు BRS కి సంబంధించిన వారు కాదా ??? మీ హయాంలోనే కదా ప్రైవేటు బొగ్గు డిపో లకి పర్మిషన్ ఇచ్చింది. నేటి మెడికల్ బోర్డు వ్యవస్థ సంక్షోభానికి కారణం ఎవరు? సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ జోక్యం, పైరవీలు తో మెడికల్ బోర్డును వివాదాస్పదం చేసింది ఎవరు ?? 2023 గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికుల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడి, పోటీ చేసే ధైర్యం కూడా చేయని మీరా మమ్మల్ని ప్రశ్నించేది..? మేం అధికారంలోకి వచ్చాకా- సుమారు 30,000 మంది కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాగా ?5,000, తదుపరి సంవత్సరంలో ?5,500 అందించాం. ?40 లక్షల ప్రమాద బీమా కల్పించాం. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంపు, శాశ్వత కార్మికులకు 1 కోటి ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు ?40 లక్షల బీమా. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా. దీజ లైజనింగ్ అధికారుల నియామకం. సింగరేణి భవిష్యత్తు కోసం సోలార్ మరియు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ. హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం బొగ్గుపై ఆధారపడకుండా సంస్థ విస్తరణ కోసం ఇతర ఖనిజ రంగాల్లో అడుగులు, ఉత్పత్తి, రవాణా, ఆర్థిక పనితీరులో రికార్డు స్థాయి పురోగతి.

2014 నుంచి సింగరేణిలో జరిగిన అక్రమాలపై విచారణకు మేం సిద్ధం.






వెంకటేష్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు




# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి.




**జనసైన్యం సిటి**

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, సిఐటియు అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ చిత్ర మిశ్రాకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్ ధర్నానుద్దేశించి మాట్లాడారు.గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన విధంగా పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి, కనీసవేతనం నెలకు రూ. 26000/- అమలు చేయాలన్నారు. వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలో 316 గ్రామపంచాయతీలలో 1430 మంది కార్మికులు, తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని పనిచేస్తున్నారని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తున్నారని, అటువంటి పారిశుద్ధ్య కార్మికులు ఏళ్ళ తరబడి పని చేసినా పనికి భద్రత, పర్మినెంట్, కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ప్రమాద బీమా లాంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. పంచాయతీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని, పంచాయతీలలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల వారికి 2వ పిఆర్సిని వర్తింపచేయాలన్నారు.కొప్పుల శంకర్ మాట్లాడుతూ... జీఓ నెం.51ని సవరించి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి పాత కేటగిరీలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2025 సం.లో 6 మాసాల పాటు కార్మికులకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం సేకరించింది. ప్రస్తుతం పెరిగిన జనాభా ప్రకారం జనాభా అవసరాల కోసం నియమించుకున్న కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు. 60 సం.లు పైబడిన, అనారోగ్యంపాలైన, సహజ మరణం, ప్రమాదంలో మరణించిన, ఇతర కారణాల వల్ల పనిచేయలేని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు మొదటి ప్రాధాన్యతనిచ్చి పని కల్పించాలని, వారసులు లేని కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కనీసం రూ.30,000/-లు ఆర్థిక సహాయం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి సారయ్య, ఆకునూరి సుధాకర్,బొజ్జా మధు నక్క,మైసా లక్ష్మి,రుద్రారపు నాంపెల్లి, వడ్లూరి లక్ష్మీనారాయణ, ఎండిగ రవీందర్ రావు, కాశిపాక శంకర్, దాసారపు జంపయ్య, పోతుల రమేష్, గాజర్ల రాజు, లద్దునూరి కుమార్, పెరుగు అశోక్, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి




**జనసైన్యం సిటి**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి విమర్శించారు. సోమవారం రోజున ముకుంద లాల్ మిస్టర్ భవన్లో తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరానికి ఎకరానికి 15వేలు రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 12, వేలు ఇస్తామని ప్రకటించి కూడా ప్రతి సీజన్లో రైతులు అకౌంట్లో జమ చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలకు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారని, గత రబీ సీజన్ రైతు భరోసా నిధులు కేవలం ఎకరా, రెండెకరాల వరకే జమ చేశారని మిగతా డబ్బులు మే నెల చివర్లోగా జమ చేస్తామని ప్రకటించినప్పటికీ ఆచరణలో రైతుల అకౌంట్లో నిధులు జమ చేయలేదన్నారు. వెంటనే రైతు భరోసా నిధులు ఇవ్వాలన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా నిధులు అందక పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నార న్నారు.జిల్లాలో వ్యవసాయ ప్రణాళిక శాస్త్రీయంగా లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిఎపి మార్కెట్లో దొరకడం లేదన్నారు.ఎరువులు పురుగుమందులు విత్తనాలు రైతులకు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెస్తూ వ్యవసాయ రంగాన్ని ముఖ్యంగా రైతాంగాన్ని నష్టపరిచే విధానాలు కొనసాగిస్తుందన్నారు. కరోనా కష్ట కాలంలో కేంద్ర బిజెపి తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు రైతులు ఐక్య సమరశీల పోరాటం నిర్వహిస్తే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి నల్ల చట్టాలు రద్దు చేసిందని గుర్తు చేశారు. ఆ సందర్భంగా రైతాంగ ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చి నేటికీ హామీలు అమలు చేయలేదన్నారు. ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. అవే నల్ల చట్టాలను మళ్లీ దొడ్డి దారిన తెస్తున్నారన్నారు.

రైతులకు ఎలాంటి ఉపయోగం లేని విత్తన చట్టాన్ని తెచ్చారని,ఇది పూర్తిగా కార్పొరేట్లకు బహుళ జాతి సంస్థలకు ఉపయోగపడుతుందన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టంతో రైతాంగం పై మరింత ఆర్థిక భారంపడే విధంగా ఉందన్నారు. రైతులకు ఉచిత కరెంటు అందకుండా చేసే కుట్రలో భాగమేనన్నారు. సబ్సిడీలు ఎత్తివేసే ప్రమాదం ఉందన్నారు. యుద్ధాల వల్ల రైతాంగానికి ప్రత్యక్ష నష్టాలు చవిచూస్తున్నారన్నారు. 2014 ఎన్నికలకు ముందు బిజెపి మోడీ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని, అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు కల్పిస్తామని, రైతుకు రెట్టింపు ఆదాయాన్ని ఇస్తామని హామీ ఇచ్చిందని, నేటికి హామీలు కలగానే మిగిలాయని, పైగా రైతు నడ్డి విరిచే విధంగా చట్టాలు తెస్తున్నారు అన్నారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు కల్పించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సన్నా చిన్నకారూ రైతులకు ఎరువులు పురుగుమందులు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి సరిపడా యూరియా అందించాలన్నారు. రైతులకు ఉపయోగం లేని, ఇబ్బందులకు గురి చేసే కిసాన్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూభారతి లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల రైతాంగ రుణాలు మాఫీ చేసి వ్యవసాయానికి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు 18 శాతం రుణాలు రైతులకు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఆరు శాతం మాత్రమే రుణాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ పాలనలో ప్రొఫెసర్ జయతి గోష్ కమిషన్ వేసిందని గుర్తు చేశారు. కమిషన్ సిఫార్సులు అమలు చేయకుండా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేశాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉన్న సాదా బైనామాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ రైతులకు అనుకూలంగా మార్చాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి, గుర్తింపు కార్డులు ఇచ్చి కౌలు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన కమిటీలు వేసి రైతులను చైతన్యం చేసి రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, జిల్లా కోశాధికారి బాసిర సంపత్ రావు, సహాయ కార్యదర్శులు చెల్పూరి రాములు, శీలం అశోక్, జనూతుల జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, కమిటీ సభ్యులు స్వప్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ వేసిన గొంగళి అక్కడే



దారి
వంకరటింకరగా ఉంటుంది
ప్రయాణం ఎన్నడూ సాఫీగా సాగదు
వద్దన్నా గుంతలు, స్పీడ్ బ్రేకర్లు వస్తాయి
జాగ్రత్తగా పయనించి గమ్యం చేరాల్సిందే !
బాధలు వద్దన్నా వెంటాడుతాయి
దెబ్బ తగిలితేనే నొప్పి అనుభవం
వైఫల భయాలు సదా వణికిస్తాయి
నవ్వుతూ ఎదగడం నేర్చుకోవాలి !
చీకటిని దాటితేనే వెలుతురులు
కళ్లు తెరిస్తేనే వాస్తవ దర్శనాలు
చెమట చిందిస్తేనే సాఫల్య తీరాలు
ఓటమి భయంతో ఆడకపోతే నరకాలు !
సఫలం కావడం కాదు ముఖ్యం
కష్టాల కడలి అలల అలజడులను..
నైపుణ్యంతో దాటడమే ప్రధానం
అలల ఉప్పెనలకు గజగజ వణికితేనే..
ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మిత్రమా !

మధుపాళీ

## విద్యాశాఖ అండతోనే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారాపు వెంకటేష్ ,మచ్చ రమేష్





**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లాలో,నగరంలో ప్రైవేట్ పాఠశాలల వారు విద్యా వ్యాపారం చేస్తూ అక్షరాలతో లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని కరీంనగర్ జిల్లాలో బీటెక్ ఫీజుల కంటే ఎల్ కే జి ఫీజులే ఎక్కువగా ఉన్నాయని, అడ్మిషన్ ఫీజు పేరుతో అయిదు వేల 20,00వేల వరకు వసూలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, వరల్డ్ అని హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికే అనేక పాఠశాలలో పాఠశాలల ఆవరణలోనే వచ్చే విద్యాసంవత్సరం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని, ఫీజుల నియంత్రణ లేదని మౌలిక వసతుల కల్పనలేదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారులే వత్తాసు పలుకుతూ వారికి అండగా నిలుస్తున్నా కరీంనగర్ జిల్లా డీఈఓ ను సస్పెండ్ చేయాలని వెంటనే కరీంనగర్ నగరంలో నిబంధన విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహణలో ఉన్న, ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని అనుమతి లేని పాఠశాల పేర్లు బహిర్గతం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ ఛాంబర్ ముట్టడిస్తామని వెంకటేష్,మచ్చ రమేష్ హెచ్చరించారు.

# భూ కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు!




తిమ్మాపూర్ మండలంమన్నెంపల్లి గ్రామంలో గత 45 సంవత్సరాల క్రితం మా గ్రామస్తులందరూ చందా వేసుకుని వైద్య సదుపాయం నిమిత్తం కొనుగోలు చేసుకున్న భూమి (డీఎంహెచ్‌వో పేరు మీద రిజిస్ట్రేషన్ కాబడిన) సర్వే నంబర్ 6 లో ఎకరం భూమిని కొందరు కబ్జా చేస్తున్నారు. దీనిపై గతంలో తహసీల్దార్ కార్యాలయంలో సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్‌తోపాటు పంచాయతీ పాలకవర్గం ఫిర్యాదు చేసింది. సర్వే చేసిన అధికారులు కబ్జాను తొలగించడం లేదు. హద్దులు ఏర్పాటు చేయడం లేదు. దీంతో తాజాగా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. 3 గుంటల స్థలం కబ్జా అయినట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించారని, దీని విలువ రూ.50 లక్షలకుపైగానేఉంటుందని తెలిపారు. భూమిని అన్యాక్రాంతము చేసిన వ్యక్తి నుండి తిరిగి గ్రామస్తులకు అప్పగించి హద్దులు ఏర్పాటు చేయించాలని సర్పంచ్ సునీతఅనిల్‌గౌడ్‌తోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు కోరారు.

విచారణకు కలెక్టర్ ఆదేశం..

గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నిజ నిర్ధారణ చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత చరిత్రలో నెహ్రూ రికార్డును అధిగమించే దిశగా నరేంద్ర మోదీ

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

### (10 జూన్ 2026 రోజు "అత్యధిక కాలం ఎన్నుకోబడిన ప్రధానమంత్రి"గా నరేంద్ర మోదీ అరుదైన రికార్డు)

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలుస్తున్నది. ప్రతి ఐదేళ్లకు ఓ సారి శాంతియుతంగా ఎన్నికలు జరుగుతున్నాయి. దేశ ప్రధానమంత్రి నుంచి వార్డు మెంబర్ వరకు ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయి. 10 జూన్ 2026 రోజు భారత ఆధునిక రాజకీయ ముఖచిత్రాన్ని మార్చి వేసే ఒక చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కానుంది. దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రజల చేత "ఎన్నికైన" ప్రధానమంత్రిగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న సుదీర్ఘ రికార్డును 10 జూన్ రోజున నరేంద్ర మోదీ అధిగమించనున్నారు. 26 మే 2014 నుంచి జూన్ 10, 2026 వరకు నిరంతరాయంగా పిఎం పదవిలో 4,399 రోజులు పూర్తి కానున్నాయి. గతంలో నెహ్రూ ప్రజాస్వామ్య బద్ధంగా "ఎన్నికైన పిఎం"గా 4,398 రోజుల పాటు (13 మే 1952 నుంచి 27 మే 1964 వరకు) సేవలు అందించారు. నెహ్రూ నెలకొల్పిన రికార్డును 10 జూన్ రోజు నరేంద్ర మోదీ బద్దలుకొట్టి అప్రతిహతంగా అత్యధిక కాలం పాటు నిరాటకంగా ఎన్నికైన పిఎంగా సేవలు అందించడం ఓ అద్భుత సందర్భం.

**నరేంద్రుడి ఖాతాలో మరో అరుదైన రికార్డు:**

సంక్షేమ ఆర్థిక విధానాలు, బలమైన జాతీయ భద్రత, స్పష్టమైన సాంస్కృతిక జాతీయవాదా లాంటి శక్తివంతమైన వ్యూహాలతో నరేంద్రుడు సంప్రదాయ రాజకీయ ఆధిపత్యాన్ని ఆసాంతం మార్చి వేశారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ వ్యతిరేకతను తిప్పికొడుతూ ప్రజాదరణ కలిగిన ప్రభుత్వ నమూనాను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ప్రధానిగా "మొత్తం పదవీ కాలాని"కి, "ఎన్నికల ద్వారా పిఎం"గా సేవలందించిన కాలానికి వ్యత్యాసం తెలుసుకోవాలి. మన తొలి ప్రధానమంత్రి నెహ్రూ దాదాపు 17 ఏండ్ల పాటు పిఎంగా సేవలు అందించారు. కాని ఇందులో 15 ఆగష్టు 1947 నుంచి 12 మే 1952 వరకు రాజ్యాంగబద్దంగా నామినేటెడ్ (ఎన్నికలు లేకుండా) ప్రధానిగా సేవలు అందించారు. స్వాతంత్ర్య భారతంలో ప్రజాస్వామ్య సార్వత్రిక తొలి ఎన్నికలు జరిగి 13 మే 1952 రోజున ఎన్నికైన పిఎంగా నెహ్రూ పదవీ స్వీకారం చేశారు. నాటి నుండి మే 27, 1964 రోజు తుది శ్వాస విడిచే వరకు 4,398 రోజుల పాటు ఎన్నికైన పిఎంగా సేవలు అందించారు. నరేంద్ర మోదీ 10 జూన్ 2026 రోజున అత్యధిక కాలం పాటు ఎన్నికైన ప్రధానమంత్రిగా నెహ్రూ రికార్డును బద్దలుకొట్టి 4,399 రోజులు నిర్విరామంగా పని చేసిన పిఎంగా అరుదైన ఘనతను సాధిస్తున్నారు. నరేంద్రుడు చిన్నతనంలోనే ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్‌గా సేవలు అందించి, ఆ తర్వాత భాజపాలో కార్యకర్తగా ఎదిగారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 07 అక్టోబర్ 2001 నుంచి నిరంతరాయంగా 22 మే 2014 వరకు సుదీర్ఘ కాలం సేవలు అందించి, ఆ తర్వాత నేరుగా పిఎంగా పదవిని చేపట్టి నేటికీ కొనసాగుతున్నారు.

**నాటి స్వతంత్ర భారత పునాదుల నుంచి నేటి డిజిటల్ శకం వరకు :**

భారతదేశ రాజకీయ, ప్రజాస్వామ్య పరిపాలనా చరిత్రలో 10 జూన్ 2026 ఒక సువర్ణ అధ్యాయం లిఖించబోతున్నది. నెహ్రూ రికార్డును అధిగమిస్తూ మోదీ అప్రతిహతంగా దూసుకుపోతున్నారు. నాటి "స్వతంత్ర భారత పునాదుల" నుండి నేటి "డిజిటల్ శకం" వరకు భారత పరిపాలనా ప్రస్థానం కొనసాగుతున్నది. ఈ చారిత్రక మైలురాయి కేవలం ఇద్దరు భిన్న ధృవాల వంటి అగ్ర నాయకుల పదవీకాలాలను పోల్చడం వీలుకాదు. గత ఏడు దశాబ్దాలుగా భారతదేశం ఎదుర్కొన్న సవాళ్లు, సంక్షోభాలు, పాలనా నమూనా లాంటి పరిణామాలు సమీక్షించుకోవడానికి ఇదో అరుదైన సందర్భం. శతాబ్దాల వలస పాలన తర్వాత విచ్ఛిన్నమైన ఆర్థిక వ్యవస్థ, రాజకీయ అస్థిరత, సంస్థాగత నిర్మాణం లేని భారతానికి గట్టి పునాదులు వేయడానికి కృషి చేశారు. నాడు 34 కోట్ల ప్రజలు ఉన్న భారతం నేడు 140




కోట్ల జనాభాకు చేరింది. నాడు జనాభాతో పాటు సమస్యలు, సవాళ్లు, సంక్షోభాలు, విపత్తులు, శాస్త్ర సాంకేతిక విప్లవాలను దాటుకుంటూ నేడు డిజిటల్ ఏఐ విప్లవం ఆసరాగా భారతం ముందడుగు వేస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తున్నది.

**నరేంద్ర మోదీ మార్క్ సమగ్రాభివృద్ధి :**

కరోనా విపత్తు విడిచిన చేదు జ్ఞాపకాలతో టెక్నాలజీ తోడుగా, ప్రజారోగ్య గొడుగు, ఆర్థిక స్వావలంభన, వ్యూహాత్మక విదేశీ విధానాలు, యూపిఐ చెల్లింపుల వెల్లువ, సిఏఏ, స్వచ్ఛ భారత్ అభియాన్, జన్ ధన్ - ఆధార్- మొబైల్ అనుసంధానం, ఆర్థిక సమ్మిళిత అభివృద్ధి, మౌళిక వనరుల కల్పన, 370 ఆర్టికల్ రద్దు, డిజిటల్ ఇండియా, ఆయుశ్మాన్ భారత్, రవాణా రంగ అభివృద్ధి, మేక్ ఇన్ ఇండియఆ, త్రిపుల్ తలాక్, బేటీ బచావో బేటీ పడావో, సోషల్ మీడియా ఉప్పెనలు, సంక్షేమ పథకాల నీడలను కల్పిస్తూ డిజిటల్ విప్లవ భారతం ఎదగడంలో నరేంద్ర మోదీ కృషి వెలకట్టలేనిది. నాడు రష్యా, అమెరికా అనే రెండు ప్రధాన శక్తి కూటములు ఉన్నప్పటికీ నెహ్రూ భారతం అలీన ఉద్యమ బాటన సాగింది. నేడు రష్యా-ఉక్రెయిన్, పాలస్తీనా-ఇజ్రాయిల్, అమెరికా/ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధాల నడుమ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకుంటూ ఆర్థికవృద్ధిని నమోదు చేసుకోవడంలో నమో పాలనా నైపుణ్యం కొనియాడాల్సిందే. అమెరికా, యూరప్, రష్యా, పశ్చిమాసియా, గ్లోబల్ సౌత్ దేశాలతో సత్సంబంధాలను సమర్థవంతంగా విస్తరించడంలో మోదీ కృతకృత్యులు కావడమే కాకుండా భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల్లో ఇనుమడింపజేశారు.

**భారతదేశ చరిత్రలో ప్రధానులు:**

నాడు 1947లో పాకిస్థాన్‌తో పోరు, 1962లో చైనాతో సంఘర్షణలను భారత్ చవిచూసింది. నాడు నిరక్షరాస్య దేశంగా చూసిన భారతం నేడు పెద్ద ఐటీ శక్తిగా ఎదగడం శుభ పరిణామం. నమో నేతృత్వంలో "సంస్కరించు, సాధించు, పరివర్తన చెందు' అనే నినాదంతో ముందుడుగు వేస్తున్నది. నరేంద్రుడు పిఎంగా 44 అంతర్జాతీయ ప్రతిష్టాత్మక పురస్కారాలు సొంతం చేసుకొని ఆలోచనాత్మక దూకుడుతో అడుగులు వేస్తున్నారు. స్వతంత్ర భారత పిఎంలుగా నెహ్రూ 16 ఏండ్ల 286 రోజులు, 12 ఏండ్లు దాటి కొనసాగుతున్న మోదీ, 15 ఏండ్ల 350 రోజులు ఇందిరాగాంధీ, 10 ఏండ్ల 4 రోజులు మన్మోహన్ సింగ్, 6 ఏండ్ల 64 రోజులు వాజ్‌పాయ్, 5 ఏండ్ల 32 రోజులు రాజీవ్‌గాంధీ, 4 ఏండ్ల 330 రోజులు పి వి నరసింహారావుల వరసలో (మురార్జీ దేశాయ్, లాల్‌బహదూర్ శాస్త్రీ, వి పి సింగ్, ఐ కె గుజ్రాల్, దేవెగౌడ, చంద్రశేఖర్, చరణ్ సింగ్) చివరన 26 రోజులు గుర్జారీలాల్ నందా పిఎంగా పని చేశారు.

10 జూన్ 2026 రోజున మరో అరుదైన, అద్భుత రికార్డును పొందనున్న మోదీ మూడవ టర్మ్‌లో మరో మూడేళ్ల పాటు పిఎంగా సేవలు అందించే అవకాశం ఉంది. అదే జరిగితే మోదీ నెలకొల్పిన ఈ రికార్డును మరొకరు బద్దలు కొట్టడం నేటి అస్థిర రాజకీయ వ్యవస్థలో అసాధ్యంగానే తోస్తున్నది. ఏప్రిల్ 2029లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు పిఎం అవుతారో స్పష్టత లేనప్పటికీ నరేంద్ర మోదీ నెలకొల్పిన రికార్డు అరుదైనది, అద్వితీయమైనది.

# మానసిక సమస్యలకు మైక్రో స్కిల్స్ కౌన్సిలింగ్ తో పరిష్కారం




జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు, భావోద్వేగ సమస్యలు మరియు సవాళ్లను అధిగమించడానికి శాస్త్రీయమైన కౌన్సెలింగ్ థెరపి ఎంతో అవసరం అని . ఇది తగిన విద్యార్హతలు ఉన్న మానసిక ఆరోగ్య నిపుణుడి సహాయంతో ఎంతో కొంత ప్రయోజనం చేకూరుతుందని ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్, ఏ పి ఏ ఇండియా వ్యవస్థాపకులు బి. కృష్ణ భరత్ అన్నారు. ఈరోజు ఏ పి ఏ ఇండియా ( అడ్వాన్సడ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ సర్వీసెస్ ఇండియా ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిజి నాగేశ్వర్ గాలిపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి అనంతరం 5 జిల్లాల హాజరు అయిన క్వాలిఫైడ్ సైకాలజిస్ట్ లకు వాగేశ్వరి డిగ్రీ ఒ పీజీ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన 'మైక్రో స్కిల్స్ ఇన్ కౌన్సిలింగ్' అనే సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన దిశా నిర్దేశం చేశారు.మన ఆలోచనలను , భావాలను అర్థం చేసుకోవడానికి మరియు జీవితాన్ని మెరుగుపరచుకోవడానికి కౌన్సిలింగ్ మాత్రమే సరియైన మార్గం చూపుతుంది అని,.కౌన్సెలింగ్ యొక్క ముఖ్యమైన ఆవశ్యకతను వివిధ అంశాల ద్వారా సులభంగా అర్థం చేసుకోవచ్చు అని అన్నారు: నాగేశ్వర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతత: ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశ వంటి సమస్యలను తగ్గించి, మానసిక ప్రశాంతతను చేకూరుస్తుందన్నారు .సమస్యల పరిష్కారం: సమస్యలను వేరే కోణంలో చూడటానికి మరియు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి సహాయపడడమే కాకుండా .ఆత్మవిశ్వాసం పెంపొందించి స్వీయ అవగాహన ద్వారా ఆత్మవిశ్వాసాన్ని మరియు స్వీయ-గౌరవాన్ని మెరుగుపరుస్తుంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏ పి ఏ ఇండియా జిల్లా అధ్యక్షులు కంకణాల రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సత్య ప్రకాష్, సైకాలజిస్ట్ లు మెతుకు సత్యం,అనురాధ, శ్రీదేవి రెడ్డి, శిరీష, లలిత, శారద, సమత, రమణాకర్ రెడ్డి, కుంటాల శ్రీనివాస్, మానస, ఈశ్వర్, శ్రీధర్ రెడ్డి, అలివేణి, సుమలత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి



**జనసైన్యం సిటి**

జమ్మికుంటలోని మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనలు, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, 2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద సీట్ల కేటాయింపును నిలిపివేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా సుమారు 100 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ, ప్రభుత్వం కల్పించాల్సిన పుస్తకాలు, బ్యాగులు తదితర సౌకర్యాలు అందించకుండా వారి తల్లిదండ్రుల నుంచే డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.


గత ఏడాది నవంబర్ 4న పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు యాజమాన్య వేధింపుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై సామాజిక సంక్షేమ, బాలల సంక్షేమ శాఖ అధికారులు విచారణ నిర్వహించినట్లు తెలిపారు.అదేవిధంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక బాలికపై పాఠశాల యాజమాన్యానికి చెందిన వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయాన్ని కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు, ఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోలేదని నాగరాజు ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వెంటనే విచారణ చేపట్టి పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద కొత్త సీట్ల కేటాయింపును నిలిపివేయాలని కలెక్టర్‌ను కోరారు.

## గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలను నిరసిస్తూ ఈ నెల 10న కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన.

**జనసైన్యం సిటి**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం మోపడానికి పదేపదే వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ ఈ నెల 10వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్నామని,దీన్ని విజయవంతం చేయుటకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. పెట్రోల్, డీజిల్ ధరలు,గ్యాస్ ధరలు పెరగడం వల్ల ప్రజల జీవనప్రమాణలపై ఆ ప్రభావం పడుతుందని, పేదల ఆర్థిక స్థితి గతులు చిన్నా భిన్నం అవుతున్నాయని,సిలిండర్ల పై వంటచేసుకునే పరిస్థితి లేకుండా పోతుందని, చిన్న చిన్న ఉద్యగాలు, ప్రైవేట్ రంగాల్లో తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకునే వారు కనీసం వారివారి వాహనాల్లో పెట్రోల్, డీజిల్ పోయించుకోవడానికే భయపడుతున్నారని అన్నారు.దేశంలో గ్యాస్ పెట్రోలు డీజిల్ కు ఎలాంటి కొరత ఏర్పడదని ప్రగల్భాలు పలికిన బిజెపి పాలకులు ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ధరలు పెంచి సామాన్యులపై పెను భారం మోపే విధంగా ధరలు విపరీతంగా పెంచిందని ఈ నేపథ్యంలో 10వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.




# ఒంటరితనాన్ని ఓడించలేమా !

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

(09 - 15 జూన్ "ఒంటరితనం అవగాహన వారోత్సవాలు" సందర్భంగా)




ఒంటరితనం ఓ మానసిక భావోద్వేగ ప్రక్రియ. కొందరికి ఒంటరితనం లేదా ఏకాంతం ఓ అద్భుత అవకాశంగా నిలిస్తే మరి కొందరిలో ఒంటరితనం ఓ అవాంఛనీయ అనారోగ్యకర సమస్యగా నిలుస్తున్నది. దాదాపు 50 శాతం జనాభా అంతర్ముఖులుగా ఒంటరితనాన్ని కోరుకుంటారు, అనారోగ్యాల బారిన పడతారు. కొందరికి ఒంటరితనం వరమయితే మరి కొందరికి అది శాపంగా మారుతోంది. పరిమిత ఒంటరితనం శారీరక, మానసిక వికాసానికి, సానుకూల భావనలు జనించడానికి దోహదపడుతుంది. మితి మీరిన ఒంటరితనం ప్రమాదకరంగా మారి చివరికి ప్రాణాంతకం కూడా అవుతుంది. ఒంటరితనాన్ని మనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తే అది వ్యక్తి సంపూర్ణ శ్రేయస్సుకు ఉపకరిస్తుంది. ఒంటరితనానికి, ఏకాంతవాసానికి తేడా ఉన్నది. ఒంటరితనం అనేది ఒక భావోద్వేగ ప్రతికూల స్థితి. తాను ఇతరులతో కనెక్ట్ కావాలని కోరుకున్నప్పటికీ, వారి చుట్టు ఎవరూ లేరని భావించడాన్ని ఒంటరితనం అనవచ్చు. ఏకాంతం అనేది ఒక వ్యక్తి కావాలని ఒంటరిగా ఉండడం, తమ చుట్టు పక్కలకు దూరంగా ఉంటూ ఆలోచనలు చేయడం అని అర్థం చేసుకోవాలి. ఏకాంతం అనేది ఒక ఆశావహ ప్రయోజనకర మానసిక స్థితి.

### ఒంటరితనం అవగాహన వారోత్సవాలు :

ఒంటరితనం అనేది రుగ్మతగా మారితే అత్యంత ప్రమాదకరం అవుతుందని, దాని పట్ల ప్రజలకు కనీస పరిజ్ఞానం అందించడానికి ప్రతి ఏట 09 నుంచి 15 జూన్ వరకు "ఒంటరితనం అవగాహన వారోత్సవాలు లేదా లోన్లీనెస్ అవేర్‌నెస్ వీక్" పాటించడం జరుగుతోంది. 2026 ఒంటరితనం అవగాహన వారం ఇతివృత్తంగా "ఒంటరితనానికి వ్యతిరేకంగా గళం విప్పుదాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తారు. సహజమైన మానవ భావోద్వేగ ఒంటరితనం పట్ల ప్రజల్లో కళంకంగా భావించబడుతున్న వేళ దానిని అధిగమించడానికి పౌర సమాజం కూడా కృషి చేయాలి. ఒంటరితనం పట్ల నిర్భయంగా, బహిరంగంగా చర్చలు చేయాలి. ఒంటరితనం వలయంలో చిక్కిన అభాగ్యులతో మాట్లాడుతూ వారితో మానవ సంబంధాలు, సంభాషణలు పెరిగే విధంగా చూద్దాం.

### ఒంటరితనం దుష్ప్రభావాలు:

నిశ్శబ్ద రుగ్మతగా సమాజంలో వ్యాపిస్తున్న ఒంటరితనాన్ని ఒక దురాచారంగా లేదా ప్రతిష్టకు మచ్చగా నిలుస్తున్న వేళ దాని పట్ల అవగాహన కల్పించడం జరగాలి. దీర్ఘకాలం పాటు ఒంటరితనాన్ని అనుభవించిన వారిలో తీవ్రమైన అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం హద్దులు మీరితే మతిమరుపు, హృదయనాళ అనారోగ్య సమస్యలు, స్ట్రోక్, నిరాశ, ఆందోళన, అకాల మరణాలు, అలసట, ఆత్మన్యూనత భావం, మానసిక ఒత్తిడి లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం ఫలితంగా శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ప్రతికూలతలతో పాటు మానవ సంబంధాల సమస్యలు ఉత్పన్నం అవుతాయి.

### ఏకాంతవాసం వల్ల ప్రయోజనాలు:

కొందరు వ్యక్తుల్లో ఒంటరితనం లేదా ఏకాంతవాసం పలు ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. వ్యక్తిగత ఎదుగుదల, ఆత్మ విమర్శ చేసుకునే అవకాశం, గత లోపాలను సరిదిద్దుకునే ఆలోచనలు, రేపటి ప్రణాళికల రచనలు, తనలోని బలాలు/బలహీనతలను విశ్లేషించుకునే సదవకాశం, లక్ష్యాసాధన మార్గాల అన్వేషణలు, తన గూర్చి తాను ఆలోచించుకోవడం, సృజనశీల ఆలోచనలు, ఉత్పత్తికి ఊతం, ఏకాగ్రత పెరుగుదల, ఇతరుల ప్రభావాలకు దూరంగా స్వతంత్ర భావాలకు పట్టం కట్టడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమతుల సామాజిక సంబంధాల్లో ప్రగతి, ఆత్మ విమర్శకు అవకాశం, విశ్రాంతి దొరకడంతో రేపటికి శక్తిని కూడగట్టుకోవడం లాంటి అనేక ప్రయోజనాలు ఒంటరితనానికి లేదా ఏతడకాంతవాసానికి ఉంటాయి.

### ఒంటరితనాన్ని ఓడించడం ఎలా ?

ఒంటరితనాన్ని ఓడించి చురుకుగా, సరదాగా సమాజంతో మమేకం అవుతూ జీవితాన్ని ఆస్వాదించడానికి కొని చిట్కాలను తెలుసుకుందాం. మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండడం, చొరవ తీసుకొని ఇతరులతో మాట్లాడడం, మన అభిరుచులకు తగిన బంధువులు/మిత్రులతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వేదికల్లో గడపడం, మనకు ఇష్టమైన పనులను చేసి ఆలడనందాన్ని పొందడం, మన భావాలను దగ్గరి వారితో పంచుకోవడం/పరిష్కార మార్గాలను తెలుసుకోవడం, ఒంటరిగా, ముభావంగా ఉండే వారికి దగ్గర కావడం లాంటి చర్యలు ఒంటరితనమనే రుగ్మతను దూరం చేస్తాయి. ఒంటరితనాన్ని పరిమితం చేస్తూ, పౌర సమాజంతో దగ్గరవుతూ, సంతోష సాగరంలో మునుగుతూ, జీవితాన్ని సుసంపన్నం చేసుకుంటూ, ఎంపిక చేసుకున్న లక్ష్యాలను అధిగమిస్తూ, అందరి మన్ననలు పొందుతూ, చలాకీగా ప్రవర్తిస్తూ ఆయుకారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉందాం, ఆనందాన్ని పంచుదాం.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ప్రత్యేక వార్డు సభలో పాల్గొన్న నగర మేయర్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక వార్డు సభలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను మరింత చేరువ చేయడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడం లక్ష్యంగా ఈ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య భద్రత పథకాలు తదితర సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు, వినతులు మరియు సమస్యలను అధికారులు ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్న మేయర్, ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటి పరిష్కారానికి నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలు తమ సమస్యలను, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను గత పాలకులు అర్హులైన లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి త్వరలోనే ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, మెరుగైన పర్యావరణాన్ని అందించగలమన్నారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, వినతిపత్రాలను సమర్పించారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

# స్నేహానికన్న మిన్న లోకాన లేదురా



స్నేహానికన్న మిన్న
లోకాన లేదురా
కలిసి నడిచే అడుగులో
కష్టం తెలియదురా
కన్నీరు తుడిచే చేతికి
స్వార్థం ఉండదురా
కల్మషం లేని నవ్వులకు
స్నేహమే వేదిక కావాలిరా
స్నేహితో పంచుకుంటే
బాధలు అన్ని సగం
అవుతాయిరా
కలిసి పంచుకుంటే
ఆనందం రెట్టింపు
అవుతుందిరా
ఆపదలో ఆదుకునే వాడు
మనసెరిగి మమత
ఆత్మీయత అనురాగాన్ని
మాటల మాధుర్యంతో
మనో ధైర్యమిచ్చే వాడు
స్నేహితుడు
స్నేహం కుల మతాలను
భాషా బేధాలను ప్రాంతీయ
విభేదాలను వివక్షలను
ఎరుగనిది
కాలం మారినా లోకం మారినా
స్నేహం బంధం మారదు
జీవిత ప్రయాణంలో
స్నేహమే మనకు శ్రీరామరక్ష
ఆశల తీరానికి స్నేహమే చుక్కాని
నిరాశ చీకటిని చీల్చే వెలుగు
స్నేహం స్నేహం ఒక ఆశా కిరణం
స్నేహం నేనుఉన్నాను అనే
భరోసా భద్రతకు చిరునామా
స్నేహం కలకాలం నడిచే వీడని
బంధం కష్టాల చీకటిలో వెలిగే
దీపం భవిష్యత్తుకు దారి దీపం
చిరునవ్వుల తోటలో
విరిసిన రూపం స్నేహం
మాటలు దాటని మనసుల సాక్షి
మౌనం తెలిపే మమతల వంతెన
అపార్థాల అలలు ఎన్ని వచ్చినా
ఆత్మీయ తీరం చేర్చే నావ స్నేహం
లోకమంతా ఎదురు తిరిగి
నిలిచినా నా వెనుక ఉండే
ధైర్యం స్నేహం మార్కెట్లో
కొంటె దొరకదు మనసుల
కలయిక అవగాహనతో
అల్లుకుపోయేది స్నేహం
నా తప్పులను సరిదిద్దే సరైన
మార్గం చూపించే మార్గదర్శి
నా గెలుపుకు నీవు పొందే
సంతోషం మన స్నేహానికి
ప్రతి రూపం
స్నేహితుని విజయాలనే
సొంత విజయాలుగా
సందడి చేసేది స్నేహమే
స్నేహం ఈ సృష్టిలో
ఒక అపురూప కావ్యం
యుగాలైన చెరిగిపోని
జ్ఞాపకం మరణమైన
విడదీయని సత్యం స్నేహం
నువ్వు నా పక్కన ఉంటే చాలు
నేస్తమా ప్రతిరోజు పండగే
యుగాలు మారిన తరాలు
గతించిన మన స్నేహగీతం
వినిపిస్తూనే ఉండాలి.
స్నేహహస్తం అందిద్దాం
సామాజిక ఉద్రిక్తతలను
అడ్డుకుందాం
స్నేహాన్ని వారధిగా చేసుకొని
సౌభ్రాతృత్వంసంఘీభావం
సామాజిక సమరసతకు
పాటుపడుదాం
స్నేహమే నా జీవితం
స్నేహమే నా శాశ్వతం
అనేది యువత జీవన
విధానం కావాలి
ఆందోళన రహిత సమాజ
స్థాపనలో యువత
క్రియాశీల పాత్ర పోషించాలి
ఆనంద మయ జీవితానికి
దగ్గరగా జీవన నైపుణ్యాలతో
నూతన జీవితాన్ని ఆవిష్కరించాలి
సమాజంలో శాంతి స్థాపనకు
స్నేహ తత్వమే సారథిగా
నిలువాలి

నేదునూరి కనకయ్య

# ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట

## కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్



జనసైన్యం సిటి

కరీంనగర్ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలిలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో లికార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని మాట్లాడారు."ప్రజా పాలన – ప్రగతి నివేదిక" కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ, "రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా పాలనలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. ప్రజలు నేడు ఆనందంగా ఉన్నారు" అని అన్నారు."రేవంతన్న ప్రభుత్వంలో ప్రజా పాలన మహిళలకు పెద్దపీట వేస్తోంది. మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్,మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలను కోటీశ్వరులు చేసే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. మహిళలందరూ రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలి" అని కోరారు. ఈ సమావేశానికి నగర మేయర్ శ్రీ కొనగల శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ శ్రీ వేణుమాధవ్, కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంక్షేమ పథకాలు ఇంకా అందని అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. "కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుంది" అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు...

# కపిలేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ పనుల ప్రారంభం



జనసైన్యం సిటి

రూ. 32 లక్షలతో నగరంలోని 42వ డివిజన్‌లో గల చారిత్రక కపిలేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల మరియు స్థానికుల సౌకర్యార్థం రూ. 32.00 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావు విచ్చేసి ఈ పనులను ప్రారంభించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ యాదగిరి సునీల్ రావు గారితో పాటు మాజీ కార్పొరేటర్ శ్రీ చంద్రమౌళి గారు ఆలయ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, కనకయ్య, శంకరయ్య, ఆలయ ప్రధాన అర్చకులు (పూజారి)ఇతర స్థానిక నాయకులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో పాత ఓటర్ సెర్చ్ విధానాన్ని పునరుద్ధరించాలి

జనసైన్యం సిటి



ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఓటర్లకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎంఐఎం కరీంనగర్ అధ్యక్షులు లిసయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌లి ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో ఉన్న లిఎస్ ఐ ఆర్–2002 ఓటర్ సెర్చ్ పోర్టల్‌లో పేరు, ఇంటి నంబర్, ఎపిక్ నంబర్, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్‌లి ఆధారంగా ఓటర్ల వివరాలను సులభంగా వెతికే అవకాశం ఉండేదని తెలిపారు. ప్రస్తుతం కొత్త పోర్టల్‌లో ఈ ప్రాథమిక సెర్చ్ ఆప్షన్లు తొలగించడంతో ఓటర్లు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేయడానికి రాష్ట్ర లేదా జిల్లా స్థాయిలో అందుబాటులో ఉండే లిఎస్ ఐ ఆర్ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ లేకపోవడంలి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రతి జిల్లాలో ప్రత్యేక లిఎస్ ఐ ఆర్ హెల్ప్‌లైన్ సెంటర్‌లి ఏర్పాటు చేసి, ఫిర్యాదులు, అభ్యర్థనలు, సాంకేతిక సమస్యలకు వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పాత ఓటర్ సెర్చ్ విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు జిల్లా స్థాయిలో హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్నికల అధికారులకు సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ మొహియుద్దీన్ బాబు జానీ, కంటెస్టెడ్ కార్పొరేటర్ అన్నెమల్ల సురేష్, ఖదీర్ శాఖాన్, రొండి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

జనసైన్యం సిటి

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం వే2న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా ఆలకించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 43 మంది ఫోన్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సమస్యలు, పింఛన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులు, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ గోడును వినిపించారు.

ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శ్రద్ధగా విని, వాటిపై సమగ్రంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, కొన్ని సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, ప్రజలు వెల్లడించిన అత్యవసర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత మండల స్థాయి అధికారులకు కూడా సమాచారం అందించి, త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పాటుపడుతూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్టు డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గానికి పెద్ద ప్రాజెక్టులు మంజూరు చేయించినట్టు ఆయన తెలిపారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ స్కూల్ , బెజ్జంకి మండలానికి 100 కోట్లతో వ్యవసాయ కళాశాల, మానకొండూర్ లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు సాగుతున్నాయని చెప్పారు. ప్రధాన సమస్యగా మారిన గుండ్లపల్లి–కొత్తూర్ రోడ్ పనులు వేగవంతం, నిధుల మంజూరు విషయం ముఖ్యమంత్రి దృష్టికి ఇదివరకే తీసుకువచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కు డిమాండ్ విపరీతంగా పెరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. బీఆర్ఎస్ పాలించిన పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయడం వల్ల ఇందిరమ్మ ఇళ్ల కోసం అన్ని గ్రామాల నుంచి డిమాండ్ పెరిగిందని ఆయన వివరించారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతుంటే కొందరు వ్యక్తులు వాటికి ఆటంకాలు సృష్టిస్తుండటం వల్ల పనులు ముందుకు సాగడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారధిని నిలిచిన వే2న్యూస్ యాజమాన్యాన్ని డాక్టర్ కవ్వంపల్లి అభినందించారు.



# కొలువులకు తగిన నైపుణ్యాలతో కూడిన విద్యను రూపొందించాలి



వడ్డేపల్లి మల్లేశం

**డిగ్రీలు పట్టాల కోసం చదివే చదువులు మళ్లీ చదువులు చెప్పడానికే పనికి వస్తాయి. ప్రపంచంలోనే యువత అగ్ర భాగం నైపుణ్యాల కొరతతో విదేశాలపై ఆధారం**

కేంద్రం దశాబ్దం క్రితం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది ఏ రంగంలో ఆ ఉద్యోగ అవకాశాలు కల్పించినారు ఇప్పటికీ స్పష్టమైన ఆధారాలు లేవు. ఇక ప్రతి ఏటా కోటి మందికి పైగా యువతీ యువకులు కొత్తగా పట్టాలు పుచ్చుకుంటూ ఉద్యోగం వేటకై ఉపాధి అన్వేషణ లో వీధిలోకి వస్తున్నారు. అయితేనేమి ఉద్యోగాల కొరత, నైపుణ్యం లేకపోవడం కారణాలు ఏవైనా అతి తక్కువ మందికి మాత్రమే కొలువులు లభిస్తున్నా ఇటీవల కాలంలో ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్య ప్రధాన వనరు కాగా 80 శాతశీ అభ్యర్థులకు ఉద్యోగాలకు కావలసిన సామర్థ్యాలు లోపిస్తున్నాయని మేధావులు విజ్ఞులు అభిప్రాయపడుతుంటే ఇక మామూలు పట్టభద్ర కోర్సులు చదివినటువంటి వాళ్ళ లోపల కూడా 90 శాతానికి పైగా చదువుతో సంబంధం లేని ఉద్యోగాలు చేస్తున్నారంటే ఈ దేశంలో చదువుకు ఉద్యోగాలకు మానసిక సంసిద్ధతకు లింకు ఎక్కడుంది?. ఇన్నింటికి తోడు ప్రభుత్వం ఇస్తున్నటువంటి హామీ ప్రకారంగా కోట్ల మందికి ఉద్యోగాలు కల్పించాల్సిన సందర్భంలో యువతకు ముందే ఆయా రంగాలలో నైపుణ్యాలను పెంపొందించి నైపుణ్యభారతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత లేదా? స్వ దేశంలో అర్హులైన వాళ్ళు లేక ఇతర దేశాలలోని యువతను తమ కంపెనీలలో తీసుకోవడం కోసం మన దేశస్తులు ఆరాటపడుతున్నారంటే మనం అర్థం చేసుకోవచ్చు.అధిక శాతం యువత వున్నా అర్హులు లేరని స్వదేశీ కంపెనీలు విదేశాల వైపు చూస్తుంటే మెజారిటీ యువత భారంగా బతుకులు వెళ్ళాదీస్తుంటే దేశాభివృద్ధి ఎలా సాధ్యం?. ఇటీవల అదాని గ్రూప్ తమ సోరశక్తి పరికరనిర్మాణాల కోసం చైనా ఇంజనీర్ల నియామకానికి ప్రభుత్వాన్ని అభ్యర్థించిన విషయం దేశీయంగా నిపుణుల కొరతకు అద్దం పడుతుంటే ఎలా? ఇదంతా మన ముందు చూపు లేకపోవడం, ప్రణాళికా బద్ధమైన కృషికి ఎన్నో అ వరోదాలున్నాయని అర్థం చేసుకోవచ్చు. సుమారు 45 ఏళ్ల క్రితం డిగ్రీ, ఫీజీ లు చేసిన వాళ్లు మళ్లీ డిగ్రీ పీజీ విద్యార్థులకు లెక్చర్స్ ఇవ్వడానికి లెక్చరర్ గా ఉద్యోగానికి మాత్రమే ఆ ఆనాడు అవకాశాలు ఉండేవి. కానీ ఈనాడు చదువుకున్న వాళ్ళు చదువు చెప్పడానికి మాత్రమే పనికొస్తే ఈ దేశం అభివృద్ధి జీరోఅన్నాల్సిందే. అందుకే బహుళ ప్రయోజన పద్ధతిలో చదివినటువంటి చదువులకు ఉపాధి అవకాశాలు శాస్త్ర సాంకేతిక రంగాలలో కల్పించుకోవడం దానికి ఇతర దేశాల యొక్క సహకారాన్ని తీసుకోవడం ప్రపంచంలోనే యువత అతిగా ఉన్నటువంటి భారతదేశశీ అందుబాటులోని అవకాశాలను పునికి పుచ్చుకొని యువ భారతదేశంగా రాణించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఈనాడు ఎంతగానో ఉన్నది.

## కొన్ని గణాంకాలను పరిశీలిద్దాం

చదివిన చదువుకు సామర్థ్యానికి సరిపోయే ఉద్యోగాలు లేనప్పుడు సృజన దెబ్బతింటుంది అక్కడ లోపం అనుకూలమైన ఉపాధి అవకాశాలు కల్పించనటువంటి ప్రభుత్వాలదే అవుతుంది. కానీ బహుళ ప్రయోజన రీతిలో ఉపయోగపడే విధంగా విద్య నైపుణ్యాలను యువత కు అందించడంలో విఫలమైతే ప్రపంచంలోనే దూసుకుపోవాలనే మన కల నిజమయ్యేది ఎలా?. ప్రస్తుతం భారతదేశంలో ఉన్న జనాభాలో 65% నవతరమే అయినా నవీన ఆధునిక సాంకేతిక రంగాల్లో సత్తా ఉన్న వారిని వెతకడం కోసం భారతీయ సంస్థలు కంపెనీలు విదేశాల వైపు చూస్తున్నాయి అంటే నిజంగా ఇది సిగ్గుచేటైన విషయం, మన యువతను మనమే అవమానించుకోవడమే అవుతుంది. ఒక అంచనా ప్రకారం గా భారతదేశంలో 40 రంగాలలో 250 కి పైగా ఉపాధి మార్గాలు నేర్చుకునే అవకాశం బలియంగా ఉంది కానీ వాటిపై అవగాహన కల్పించే వాతావరణం విద్యాలయాలలో లేకపోవడంతో యువత మొక్కుబడిగా 93 శాతం మంది ఇంజనీరింగ్,మె డిసిన్, ఐటి, మేనేజ్మెంట్ వంటి కొన్ని రంగాలకే పరిమితమై విద్యను అభ్యసిస్తూ ఉంటే మిగతా రంగాలు కునా రిల్లిపోక మరే మవుతాయి? అందుకే కదా ఆ రంగాలలో నిపుణుల కోసం ఇతర దేశస్తులపైన ఆధారపడేది. ఒక అంచనా ప్రకారం గా రానున్న రోజులలో ఏఐ, రోబోటిక్స్, హరిత ఇంధనాలు, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్, డిజిటల్ మార్కెటింగ్ డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం రంగాలలో ఎన్నో కొత్త అవకాశాలు రానున్నాయి ఆ రంగాలలో పనిచేయడానికి సంసిద్ధులను తయారు చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది కదా! ఒక అంచనా ప్రకారం గా పునరుత్పాదక ఇంధన రంగంలోనే 17 లక్షల నూతన



ఉద్యోగాలు అంది వస్తాయని నిపుణులు అంచనా వేస్తుంటే దేశ యువతకు అవకాశాలను కల్పించవలసిన బాధ్యతను పాలకులు, తల్లిదండ్రులు మరిచిపోతే ఎలా? విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు, తరగతి గదులు, పరిశ్రమలు, సాంకేతిక నైపుణ్య సంస్థల మధ్యన సత్సంబంధాలు ఒక అవగాహన ఉన్నప్పుడు మాత్రమే లక్షలాది ఉద్యోగాలను చేయి దాటకుండా బయటికి పోకుండా కాపాడుకునే అవకాశం ఉంటుంది. యువత ఎక్కువగా ఉన్నదని మురిసిపోతే లాభమేమున్నది? ప్రతి యువతలో ప్రతి ఒక్కరు కూడా ఒక్కొక్క రంగంలో నిష్ణాతులు అని సగర్వంగా చెప్పుకునే సత్తా మనకు ఉండాలి ఆ బాధ్యత పాలకులది ఆ వైపుగా ఆలోచించవలసిన సామాజిక చింతన తల్లిదండ్రులకు కూడా అవసరమే. సాధారణంగా భారతదేశంలో పట్టభద్ర స్థాయి చదువుకోవడం, ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూడడం, అంతటితోనే ముగిసిపోవడం గతంలో ఆనవాయితీగా ఉండేది. కానీ కాలక్రమంలో సర్కారీ నౌకర్లను ప్రభుత్వాలు భారీగా తగ్గించి ప్రయివేట్ వైపు మొగ్గు చూపడంతో పాటు వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో కూడా తలెత్తిన సంక్షోభం వల్ల ఎంతోమంది వ్యవసాయ రంగంలో ఉపాధిని కోల్పోవడం వల్ల విధి లేని పరిస్థితిలో ఉద్యోగాల వేటలో పోటీ పడుతున్నారు. ఈ పోటీకి తగిన రీతిలో ఉద్యోగ అవకాశాలను కల్పించవలసినటువంటి బాధ్యత కేంద్ర రాష్ట్రాల పైన ఉన్నది అందుకు కేవలం వేతనం ఇస్తే సరిపోతుందని కాదు ఉద్యోగానికి తగిన నైపుణ్యం ఉన్నప్పుడు ఉత్పత్తి పంపిణీ విదేశాలకు ఎగుమతి చేయడంలో మన దేశం ముందు వరుసలో ఉంటుంది. ఆ రకమైనటువంటి అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లడానికి మనకు ఉన్నటువంటి లక్షలాది అవకాశాలను ఉపయోగించుకోలేకపోవడం మన నేరమే... కానీ మన యువతలో విజ్ఞానం నైపుణ్యం లేక కాదు.

## సరిచూ చుకొని సవరించుకోవాలి

ముఖ్యంగా భారతదేశంలో యువతలో నిర్లక్ష్యం, తప్పటడుగులు, అసాంఘిక లక్షణాలు, టీవీ సెల్ ఫోన్ వ్యవస్థ వంటి అంశాలు కూడా అతిగా ప్రభావితం చేయడం వల్ల యువత దారి తప్పుతున్నది. క్లబ్బులు పబ్బులు ఈవెంట్లు, మద్యపానం ధూమపానం వంటివన్నీ కూడా యువత పైన చెడు ప్రభావం చూపడం వల్ల మన యువతను మనమే నిందించుకునే దౌర్భాగ్య పరిస్థితులు దాపురించినవి. ఈ దుష్ట సంస్కృతిని కట్టడి చేయడానికి పాలకులు చట్టబద్ధమైన రీతిలో నిషేధం విధించడంతోపాటు ఔత్సాహిక ప్రోత్సాకాలను అందించే క్రమంలో నైపుణ్య సంస్థలను విరివిగా నెలకొల్పి భారతదేశంలో ఏ రంగానికైనా యువతను నిపుణులను మేధావులను బుద్ధి జీవులను శాస్త్రవేత్తలను అందించగలం అని సగర్వంగా చెప్పుకునే సత్తా మనకు ఉంది. స్పృహ సోయి తపన పాలకులకు ఉంటే కచ్చితంగా ప్రపంచంలో అగ్రభాగాన నిలబడతామనడంలో సందేహం లేదు.

చదువుకునే వాళ్ళ సంఖ్య గణనీయంగా పెరిగింది. చదువుకు దూరం అవుతున్న వాళ్ల సంఖ్య నిల్ అని చెప్పిన అతిశయోక్తి లేదు. ఎక్కడో మారుమూల ప్రాంతాలు లేదా గిరిజన ఆదివాసి ప్రాంతాలలో కొంత ఇబ్బంది జరగవచ్చు కానీ ప్రస్తుత నాగరిక సమాజంలో ప్రభుత్వాలు కల్పిస్తున్నటువంటి విద్యా అవకాశాలను ఉపయోగించుకోవడం ద్వారా యువత విద్యారంగంలో నిలదొక్కుకుంటున్నారు అందుకు తగినటువంటి సౌకర్యాలను కూడా ప్రభుత్వాలు కల్పిస్తున్నారు కానీ పక్కదారి పట్టించే అసాంఘిక కార్యకలాపాలు దుష్ట సంస్కృతి యువతను పక్కకు లాగుతూ ఉంటే వాళ్ల మనసు మేధోపరమైనటువంటి అంశాల పైన నిలవడం కష్టం కదా! ఈ లోపాలను తల్లిదండ్రులు కూడా గుర్తించి ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో తమ పిల్లలను జారవిడుచుకుంటున్నటువంటి పరిస్థితులు కూడా ఇవ్వాల కనపడుతున్నాయి. సాంఘిక రాజకీయ రంగంలో ఉన్నటువంటి అనేక అసమానతలు అంతరాలు క్లబ్బులు పబ్బులు ఈవెంట్లు డ్రగ్స్ మధ్యము మత్తు పానీయాలు ఇవన్నీటిని నిషేధించి యువతను కారో?్యనముఖులను చేయగలిగితే ప్రపంచంలోనే భారతదేశం యువ నిపుణులు శాస్త్రవేత్తలు సాంకేతిక నిపుణులతో కూడినటువంటి అత్యున్నత స్థాయిలో అగ్ర బాగా న నిలబడుతుంది అనడంలో సందేహం లేదు. చదివినది ఒకటి చేసే ఉద్యోగం మరొకటి అది కూడా కనీసం జీవితానికి విలువలకు నైపుణ్యాలకు సంబంధించినవి కాకుండా గుమస్తాలుగా లెక్కలు చేసి వేతనాలు పంచి సర్దుబాటు చేసే పోస్టుల్లో లక్షలాదిమంది ఉంటే ఏ రకంగా ఈ దేశాభివృద్ధికి ఉపయోగపడతారు? అందుకే సేవా రంగానికి సంబంధించిన ఉద్యోగాలను తక్కువ చేసి నైపుణ్య రంగాలకు సంబంధించిన ఉద్యోగాలను ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో లక్షలాది పోస్టులను కల్పించడం ద్వారా శాస్త్ర సాంకేతిక రంగాలను శాసించగలిగే స్థాయిలో మనం నిలబడగలిగితే అనేక రంగాలలో ఉత్పత్తిని అధికం చేసుకునే అవకాశం ఉంది. అనేక అంశాలకు సంబంధించి పరిష్కారాలను కూడా మన భారతదేశంలో కనిపెట్టే ఆస్కారం కూడా ఉంటుంది. పర్యావరణ పరిరక్షణ, సముద్ర జలాల పరిశుద్దీకరణ, పునరుత్పాదక ఇంధన వనరుల యొక్క అతి వినియోగం, ప్రమాదకర ఇంధన వనరుల వినియోగాన్ని తగ్గించే నూతన వనరుల ఆవిష్కరణ ప్రధానమైనటువంటి అంశాలు. విశ్వవిద్యాలయాలు, విజ్ఞానానికి నెలవులు మానవీయ విలువలకు ఆనవాళ్లు. ఈ రెండు లక్షణాలను పునికి పుచ్చుకుంటే అభ్యుదయ అగ్రగామిగా ప్రపంచ పటంలో భారత్ తన స్థిరమైన స్థానాన్ని పదిల పరుచుకుంటుంది అనడంలో సందేహం లేదు.

## ప్రభుత్వ బడులను తగ్గిస్తే ప్రభుత్వం పై తిరుగుబాటే

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రంలో 27వేలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను 4000 పాఠశాలలకు కుధిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వ విద్యారంగా బలోపేత విధానానికి వ్యతిరేకంగా ఉన్నాయని, సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన వద్ద ఉంటే అభివృద్ధి జరుగుతుందని చెప్తూ ఇలా 23వేల ప్రభుత్వ పాఠశాలలు ఎత్తివేస్తే పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య దూరమయ్యే పరిస్థితి ఉంటుందని, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యారంగాన్ని రాష్ట్రంలో ప్రోత్సహించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ పాఠశాలలో మూసివేయమని బడ్జెట్లో విద్యకు నిధులు పెంచుతామని చెప్పి నేడు ప్రభుత్వ పాఠశాలలు కుదిస్తామనడం ఎంత వరకు సమంజసం అని, విద్యాశాఖనూ తన వద్ద పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృధి చేసి ప్రవేట్ విద్యను అరికట్టాల్సింది పోయి ప్రభుత్వ విద్య నిర్వీర్యం చేయాలని చూస్తే పేద, మధ్య తరగతి విద్యార్థులు,వారి తల్లితండ్రులను కలుపుకొని ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామని రేవంత్ రెడ్డి వెంటనే ప్రభుత్వ పాఠశాలలను కుదిస్తామని చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్మీ ఉద్యోగాలు సాధించిన యువకులకు ఘన సన్మానం



**జనసైన్యం సిటి**

అలయన్స్ అధ్యక్షులు బండారి నరసయ్య మాట్లాడుతూ.పట్టుదల క్రమశిక్షణతో చదివి నమ్ముకున్న కస్తాన్ని వమ్ముచేయకుండా ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అన్న తమ్ముళ్లు ఓదెల అనంద్ మరియు శివవీరిద్దరూ పట్టుదలతో క్రమశిక్షణ తో చదివిన వీరు ఉద్యోగం పొందుటకు పేదరికం అడ్డుకాదు అని నిరూపించారు అని తల్లిదండ్రులు ఓదెల లక్ష్మణ్ అనిత రోజు కుట్టు మిషన్ తొక్కితే కానీ పూట గడవని కుటుంబం అలాంటి కుటుంబంలో జన్మించిన అన్న తమ్ముళ్లు చిన్నప్పటినుండి కష్టం అంటే ఏంటో కళ్ళారా చూస్తూ చదువులో రాణిస్తూనే ఈమధ్య నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే పట్టుదలనే నమ్ముకుని రేయింబవళ్లు కష్టపడి చదివి అగ్నివీర్ ఆర్మీ ఉద్యోగాలు సంపాదించడం ఆ కుటుంబానికి ఎంతో గర్వకారణం అని యువత చెడు మార్గం వైపు మత్తు గాంజాయ్. ఆన్లైన్ గేమ్స్ వైపు పయనించ కుండా ఉన్న సమయాన్ని చక్కగా ప్రణాళికతో చదువు. ఉద్యోగం కుటుంబం పై దృష్టి పెట్టి చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని. గ్రామ యువకులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కునబోయిన బాలరాజు. కోశాధికారి సత్యనారాయణ గౌడ్, పిఆర్ఓ రాజ ఎల్లయ్య మీడియా సెల్ దయ్యాల సురేష్. పర్ష ఐలయ్య. కోహెడ భాస్కర్ గౌడ్.మొగిళ్ళ బాబు. అంతటి తిరుపతి. మహేష్ దినేష్.మేకల ఐలయ్య. సతీష్ రమణారెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్నట్లు అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి



**జన**

కరీంనగర్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆవాజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్, అడ్వకేట్ ఏ.వి. రమణ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న పలు అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు. ముఖ్యంగా కొన్ని విద్యాసంస్థలు సరైన అనుమతులు, గుర్తింపులు లేకుండా శాఖలు నిర్వహిస్తున్నాయా, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల నుంచి వసూలు చేసిన ఫీజులతో భారీ ఎత్తున ప్రకటనలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తున్నాయా అనే అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే విద్యాసంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఫీజులు వసూలు చేస్తున్నాయా, గుర్తింపు షరతులను పాటిస్తున్నాయా అనే విషయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లయితే సంబంధిత విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఈఓను అభ్యర్థించారు.విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాల పరిరక్షణతో పాటు విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించే దిశగా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని అడ్వకేట్ ఏ.వి. రమణ కోరారు.

# కేంద్ర ప్రభుత్వం పరీక్షలపై నమ్మకాన్ని పునరుద్ధరిస్తుందా?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

భారతదేశ విద్యా వ్యవస్థ నేడు ఒక కీలకమైన పరీక్షను ఎదుర్కొంటోంది. ఈ పరీక్ష విద్యార్థులు రాసేది కాదు, విద్యా






సంస్థలు ఎదుర్కొంటున్నది. ఇటీవల జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (ఎన్ఈఈటీ), జాతీయ పరీక్షా సంస్థ (ఎన్టీఏ), కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (సీబీఎస్ఈ), జాతీయ విద్యా పరిశోధన & శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) చుట్టూ తలెత్తిన వివాదాలు దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తాయి. ప్రశ్నాపత్రాల లీకేజీ, మూల్యాంకన విధానాలపై సందేహాలు, పాఠ్యపుస్తకాల రూపకల్పనలో జరిగిన తప్పిదాలు వేర్వేరు సంఘటనలుగా కనిపించినప్పటికీ, వాటన్నింటినీ కలిపే ఒకే లింక్ ఉంది. అదే పారదర్శకత లోపం. జవాబుదారీతనం కొరత. విద్యా నాయకత్వం బలహీనత.

ప్రతి సంవత్సరం ఎన్ఈఈటీ పరీక్షకు 20 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరవుతున్నారు. వైద్య విద్యలో ప్రవేశం కోసం జరిగే ఈ పరీక్ష దేశంలోని అత్యంత పోటీ పరీక్షలలో ఒకటి. ఒక విద్యార్థి విజయం వెనుక ఎన్నో సంవత్సరాల కష్టం, కుటుంబాల ఆర్థిక త్యాగాలు, మానసిక ఒత్తిడి దాగి ఉంటాయి. అలాంటి పరీక్షలో ప్రశ్నాపత్రం లీకైందనే వార్త వెలువడితే అది కేవలం ఒక పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదు. లక్షలాది మంది యువత కన్న కలలను బుగ్గి చేసిన అగ్నికీలలు. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ కమిటీ ఎన్టీఏను "పేపర్ లీక్ అంటే ఏమిటి?" అని ప్రశ్నించడం అత్యంత సముచితం. కొద్దిమంది చేతుల్లో ప్రశ్నలు ముందుగానే చేరితే దానిని లీక్ కాదని చెప్పడం ప్రజలను నమ్మించే వాదన కాదు. చట్టపరమైన నిర్వచనాల కంటే ప్రజల విశ్వాసమే ముఖ్యమైనది.

విద్యావేత్త పాలో ఫ్రెయిరే ఒకసారి "విద్య విముక్తి సాధనం కావాలి, అనుమానాల మూలం కాదు" అని అన్నారు. కానీ నేడు పరీక్షా వ్యవస్థ విద్యార్థులకు నమ్మకం ఇవ్వడం కంటే అనుమానాలను ఎక్కువగా కలిగిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందా లేదా అనే అంశం కంటే, లీక్ అయ్యి ఉండొచ్చనే భావన కూడా విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తుంది. పరీక్షా వ్యవస్థపై నమ్మకం కోల్పోయిన సమాజం ప్రతిభను గుర్తించలేని సమాజంగా మారే ప్రమాదం ఉంది.

ఇక కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (సీబీఎస్ఈ) ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానం చుట్టూ తలెత్తిన వివాదాలు మరో ముఖ్యమైన అంశాన్ని ముందుకు తెచ్చాయి. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అవసరమే. అయితే సాంకేతికత అనేది అంతిమ లక్ష్యం కాదు. అది ఒక సాధనం మాత్రమే. విద్యార్థులకు న్యాయం జరిగేలా, మూల్యాంకన ప్రక్రియ మరింత ఖచ్చితంగా ఉండేలా దాన్ని ఉపయోగించాలి. పూర్తి స్థాయి సన్నాహాలు లేకుండా, సమగ్ర పరీక్షలు నిర్వహించకుండా కొత్త విధానాలను అమలు చేస్తే ఫలితంగా గందరగోళం ఏర్పడుతుంది. పరీక్షల ఫలితాలపై సందేహాలు వస్తే విద్యార్థుల కంటే ఎక్కువ నష్టపోయేది సంస్థల విశ్వసనీయతే.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలను పరిశీలిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. విజయవంతమైన విద్యా వ్యవస్థలన్నీ పారదర్శకత, స్వతంత్ర సమీక్ష, ప్రజా పర్యవేక్షణ అనే మూడు స్తంభాలపై నిలబడి ఉంటాయి. ఫిన్లాండ్, కెనడా, దక్షిణ కొరియా వంటి దేశాలు విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, పరీక్షా నిర్వహణలో అత్యున్నత స్థాయి విశ్వసనీయతను కాపాడుతున్నాయి. భారతదేశం వంటి విస్తారమైన దేశంలో సవాళ్లు ఎక్కువే అయినప్పటికీ, జవాబుదారీతనం విషయంలో రాజీ పడే అవకాశం లేదు.

జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) పాఠ్యపుస్తకాల వివాదం కూడా సంస్థాగత బాధ్యత ఎంత ముఖ్యమో గుర్తు చేసింది. విద్యావేత్తల సలహాలు తీసుకోవచ్చు, నిపుణుల కమిటీలు ఏర్పాటు చేయవచ్చు. కానీ తుది బాధ్యత సంస్థదే కావాలి. ఒక జాతీయ విద్యా సంస్థ ప్రచురించే ప్రతి పదం లక్షలాది మంది విద్యార్థుల ఆలోచనలను ప్రభావితం చేస్తుంది. అందువల్ల ఏ తప్పు జరిగినా బాధ్యతను ఇతరులపై నెట్టివేయడం సరైన విధానం కాదు.ఇక్కడ మరో కీలకమైన ప్రశ్న తలెత్తుతోంది. విద్యా సంస్థలకు నాయకత్వం వహించాల్సింది ఎవరు? భారతదేశంలో అనేక కీలక విద్యా సంస్థలకు పరిపాలనా సేవల నుంచి వచ్చిన అధికారులు అధిపతులుగా నియమితులవుతున్నారు. పరిపాలనా అనుభవం విలువైనదే. కానీ విద్య అనేది కేవలం ఫైళ్ల నిర్వహణ కాదు. అది బోధన, అభ్యాసం, మూల్యాంకనం, బాలల మనస్తత్వం, సామాజిక బాధ్యత వంటి అనేక అంశాల సమ్మేళనం. అందువల్ల విద్యా సంస్థలకు విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యా పరిపాలనలో నైపుణ్యం కలిగిన వ్యక్తులు నాయకత్వం వహించాల్సిన అవసరం ఉంది.ఐఏఎస్ వంటి బ్యూరోక్రాట్స్ కాదు.

జాతీయ విద్యా విధానం-2020 విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహించాలని స్పష్టంగా పేర్కొంది. అయితే విమర్శనాత్మక ఆలోచన విద్యార్థులకు మాత్రమే పరిమితం కాకూడదు. విద్యా సంస్థలు కూడా తమ నిర్ణయాలను విమర్శనాత్మకంగా పరిశీలించాలి. తప్పులు జరిగితే అంగీకరించాలి. వాటిని సరిదిద్దే యంత్రాంగాలను బలోపేతం చేయాలి. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉండాలి. ప్రజాస్వామ్యంలో విద్యా సంస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండటం అనివార్యం.

భారతదేశంలో ప్రతి సంవత్సరం కోట్లాది మంది విద్యార్థులు వివిధ బోర్డు పరీక్షలు, ప్రవేశ పరీక్షలు రాస్తున్నారు. ఈ భారీ వ్యవస్థలో ఒక్క చిన్న లోపం కూడా లక్షలాది మంది జీవితాలను అతలాకుతలం చేసే అవకాశం ఉంది. అందువల్ల పరీక్షల నిర్వహణ, ప్రశ్నాపత్రాల భద్రత, మూల్యాంకన ప్రక్రియ, ఫలితాల ప్రకటన వంటి ప్రతి దశపై స్వతంత్ర తనిఖీలు జరగాలి. పరీక్షా సంస్థల పనితీరుపై క్రమం తప్పకుండా ప్రజా నివేదికలు విడుదల చేయాలి. సాంకేతిక భద్రతా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి.

విద్యా తత్వవేత్త జాన్ డ్యూయీ "విద్య అనేది భవిష్యత్తు కోసం చేసే సిద్ధత కాదు; విద్యే భవిష్యత్తు" అని చెప్పాడు. ఈ మాటలను దృష్టిలో ఉంచుకుంటే, విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం కాపాడటం దేశ భవిష్యత్తును కాపాడటంతో సమానం. పరీక్షల్లో న్యాయం జరిగిందనే నమ్మకం విద్యార్థుల్లో ఉండాలి. ప్రతిభ, కృషి, సామర్థ్యమే విజయాన్ని నిర్ణయిస్తాయనే భావన బలపడాలి. లేదంటే యువతలో నిరాశ, వ్యవస్థపై అవిశ్వాసం పెరుగుతాయి.

అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్టీఏ, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ వంటి సంస్థలు రక్షణాత్మక ధోరణిని విడనాడాలి. ప్రజల ముందు పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలి. విద్యా రంగాన్ని కేవలం పరిపాలనా కోణంలో కాకుండా, సామాజిక బాధ్యత కోణంలో చూడాలి. పరీక్షల నిర్వహణలో స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. విద్యావేత్తల నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతి వివాదాన్ని ఒక హెచ్చరికగా స్వీకరించి వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి.

ఎందుకంటే ఒక దేశం భవిష్యత్తు దాని యువత చేతుల్లో ఉంటే, ఆ యువత భవిష్యత్తు విద్యా వ్యవస్థ చేతుల్లో ఉంటుంది. ఆ వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతింటే అది కేవలం విద్యా సంక్షోభం మాత్రమే కాదు... జాతీయ సంక్షోభంగా మారే ప్రమాదం కూడా ఉంది. అందుకే పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, విద్యా నాయకత్వం, ప్రజా విశ్వాసం అనే నాలుగు సూత్రాలను కేంద్రంగా చేసుకుని సమగ్ర సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం అత్యవసరంగా ఉంది.

**కొన్ని సూచనలు:**

ప్రశ్నాపత్రాల భద్రతపై స్వతంత్ర జాతీయ ఆడిట్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.పరీక్షా వివాదాలపై 30 రోజుల్లోపు ప్రజా నివేదిక విడుదల చేయడం తప్పనిసరి చేయాలి.

విద్యా సంస్థల అధిపతుల నియామకంలో విద్యావేత్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

మూల్యాంకన విధానాలపై ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి స్వతంత్ర సమీక్ష నిర్వహించాలి.విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కారానికి పూర్తిగా స్వతంత్ర విద్యా అంబుడ్స్‌మన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

## రన్నింగ్ కాలమ్

ఎట్టకేలకు లభించింది
ఉక్కపోతల ఉపశమనం
తీపికబురులా వచ్చింది
రుతుపవనాల ఆగమనం

కరెంటు బిల్లు మోతలతో
జనాల జేబుకు చిల్లులు
మృగశిర కార్తె చలవతో
కురిసిన తొలకరి జల్లులు



-పెనుగొండ బసవేశ్వర్..

# పత్రికా విలువల చైతన్యం అలనాటి జీవగడ్డ



జనసైన్యం సిటి


పందొమ్మిది వందల ఎనభై ఐదు లో కరీంనగర్ నుంచి బి విజయకుమార్ సంపాదకత్వంలో వెలువడిన జీవగడ్డ దినపత్రిక పత్రికా విలువల చైతన్యం అని పలువురు వక్తలు కొనియాడారు. జూన్ 7 ఆదివారం సాయంత్రం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అధ్యక్షతన జీవగడ్డ మిత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు 41 సంవత్సరాల నాడు కలిసి పని చేసిన జీవగడ్డ మిత్రులు భావోద్వేగాలు పంచుకున్నారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ తెలుగు పత్రికారంగా చరిత్రలో ఉన్నత విలువలు కలిగిన పత్రిక జీవగడ్డ అని , ఆ పత్రిక వ్యవస్థాపకులు బి విజయ్ కుమార్ సామాజిక దృక్పథంతో ఎన్నో కష్టాలు ఎదురించి పత్రిక ప్రారంభించారని అందులో పని చేసిన పాత్రికేయులు వివిధ రంగాల్లో ఉత్తమ వ్యక్తిత్వంతో తీర్చిదిద్దబడ్డారని అన్నారు. ఈ నవతరం జర్నలిస్టులు విజయ్ కుమార్ పాత్రికేయ విలువలను అధ్యయనం చేయాలన్నారు. ఆయన పేర మిత్రులు ఏ కార్యక్రమం చేసినా తన సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మరొక అతిథి పత్రికా సంపాదకులు టంకశాల అశోక్ మాట్లాడుతూ విజయ్ కుమార్ జీవగడ్డ కన్నా ముందు 'విద్యుల్లత' అనే సాహిత్య పత్రిక నడిపారని , మార్చ్ అనే కవితా సంకలనం ప్రచురించారని అది ప్రభుత్వ నిషేధానికి గురి అయిందన్నారు. ఆ తర్వాత కొనసాగింపుగా జీవగడ్డ పత్రిక వచ్చిందని తెలిపారు. 'మన తెలంగాణ' పత్రిక సంపాదకులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ జీవగడ్డ పత్రికకు ముందు నుంచే తాము స్నేహితులమని అన్నారు. తాను కరీంనగర్ లో నాలుగు సంవత్సరాలు పనిచేసిన కాలంలో కష్ట నష్టాలలో ఎదురీదిన జీవ గడ్డను దగ్గర ఉండి చూశానని తన జ్ఞాపకాలను పంచుకున్నారు. జీవగడ్డ వ్యవస్థాపనతోనే సంపాదక వృత్తి చేపట్టిన తెలంగాణ మీడియా అకాడమీ పూర్వ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ జీవగడ్డ పత్రికారంగ చరిత్రలో అందులో పని చేసిన పాత్రికేయులకు గొప్ప చైతన్య స్ఫూర్తినినింపింది అన్నారు. జీవగడ్డ కర్తవ్యం ఈనాటి తరం కోసం తెలియపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఘంటా చక్రపాణి అప్పటికప్పుడే జీవగడ్డ డాట్ ఇన్ పేర వెబ్సైట్ ను రూపొందించారు. సమావేశంలో మూడు తీర్మానాలను ఆమోదించారు.

1. జీవగడ్డ వెబ్ సైట్
సాంకేతిక ప్రమాణాలతో నిర్మించి అందులో సంపాదకుడు బి విజయ్ కుమార్ ప్రొఫైల్, అలనాటి జీవగడ్డ పత్రికల సమాచారం పొందుపాలు పొందుపరచాలి.
2. జీవగడ్డ పేరు మీద ఒక ఫౌండేషన్ స్థాపించి దానిద్వారా కొన్ని కార్యక్రమాలు నిర్వహించాలి. ఉత్తమ విలువలు నైతిక ప్రమాణాలు గల జర్నలిజం వృత్తి నైపుణ్యాన్ని వృద్ధిపరిచే కార్యక్రమాలు చేయాలి.
3. విజయ్ కుమార్ 1969 ప్రాంతంలో స్థాపించిన' విద్యుల్లత ' పత్రిక ల కాపీలను 1985లో స్థాపించిన జీవగడ్డ దినపత్రికల ప్రజలను డిజిటలైజేషన్ చేయించాలని
తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో
జీవగడ్డ సంపాదకులు విజయకుమార్ గారి సహచరి సబిత , జీవగడ్డ న్యూస్ ఎడిటర్ గా పనిచేసిన కెవెన్ చారి సహచరి సులోచన లురావడం అందరిని పాత రోజులను గుర్తు చేసుకున్నట్లయింది. సమావేశంలో సీనియర్ పాత్రికేయులు ఆవునూరి సమ్మయ్య తో పాటు తొలినాళ్లలో జీవ గడ్డలో పాత్రికేయ వృత్తిని చేపట్టిన పిట్టల రవీందర్, వైయస్ శర్మ, ఎలగందల రవి, అన్నవరం దేవేందర్, మంద భీంరెడ్డి, ఇమ్మడి సంపత్ కుమార్, పొడి శెట్టి వెంకట రాజం, ఎలగందుల రవి రాహుల్ లు పాల్గొని తమ అనుభవాలను అనుబంధాలను గుర్తుచేసుకొని ప్రసంగించారు. కరీంనగర్లో విజయ్ కుమార్ విగ్రహాన్ని అనువైన చోట ప్రతిష్ఠించాలని మాట్లాడారు. జీవగడ్డ ఒక చైతన్య కేంద్రం అని దాని స్ఫూర్తితోనే తామంతా వివిధ రంగాల్లో నిలదొక్కుకొని జీవితాన్ని సృజనాత్మకంగా మలుచుకుంటున్నట్లు తెలిపారు. జీవ గడ్డ స్ఫూర్తిని సజీవంగా నిలిపేందుకు కరీంనగర్ లో కూడా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవాలని అనుకున్నారు.

# హిమ్మత్‌రావుపేటలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ



**కొడిమ్యాల, ( జన సైన్యం న్యూస్):**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం హిమ్మత్‌రావుపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ మల్యాల అనసూర్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. గ్రామ ప్రజలకు సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల అనసూర్య, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి భార్గవి, లైన్ ఇన్‌స్పెక్టర్, విఆర్వో, సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలి

**జనసైన్యం సిటి**



హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను వెంటనే మెరుగుపరచాలని, అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు హుస్నాబాద్ మండల వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల రాజు మాట్లాడుతూ జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని కోరారు. పాఠశాలల్లో మరుగుదొడ్లను శుభ్రపరచడంతో పాటు అవసరమైన చోట కొత్త మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, తరగతి గదుల్లో విద్యార్థులకు సరిపడా బల్లలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా పుస్తకాలు విక్రయించడం, అధిక ఫీజులు వసూలు చేయడం ద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చి విద్యను వ్యాపారంగా నిర్వహించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అనేక ప్రైవేట్ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు, ఆట స్థలాలు, పార్కింగ్ సదుపాయాలు లేకపోయినా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని, ఇటువంటి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, తల్లిదండ్రుల ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హుస్నాబాద్ నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి, నగర సంయుక్త కార్యదర్శులు రంజిత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలి.



జనసైన్యం సిటి


ఏల్ నినో ప్రభావంతో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఎదురవుతున్న నేపథ్యంలో రైతాంగం సమగ్ర వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ శాఖ ఏడీఏ వాణి సూచించారు. హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ క్లస్టర్ గ్రామాల పరిధిలో సమగ్ర వ్యవసాయ క్లస్టర్ కార్యక్రమంలో భాగంగా మీర్జాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేపట్టాలని, ఒకే పంటపై ఆధారపడకుండా పప్పుధాన్యాలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డీపీఎం వాసుదేవ్ మాట్లాడుతూ ఐఎఫ్‌సీ గ్రామాల్లో రైతులకు వివిధ సేవలు అందించేందుకు పల్లె మహిళా జీవనోపాధుల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, సేంద్రియ ఎరువులు తదితర అవసరమైన సామగ్రి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఏపీఎం తిరుపతి మాట్లాడుతూ భూసార అభివృద్ధి, చెరువుల పూడికతీత పనులకు చర్యలు చేపట్టామని, అలాగే వ్యవసాయ ఉత్పత్తుల విలువ వృద్ధి కోసం ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు దిశగా రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వాసన్ ఎన్జీవో ప్రతినిధి అనిల్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా మీర్జాపూర్ క్లస్టర్‌పై సమగ్ర నివేదిక రూపొందించామని, దానికి అనుగుణంగా ప్రభుత్వ శాఖలు, ఇతర సంస్థల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారి పూజ మాట్లాడుతూ పంట మార్పిడి కార్యక్రమంలో రైతులందరూ భాగస్వాములు కావాలని, ఇందుకు వ్యవసాయ శాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ సర్పంచ్ సంపత్ కుమార్, బల్లునాయక్ తండా సర్పంచ్ జవహర్, సీసీ బిక్షపతి, ఏఈవో సంగీత, ఉపసర్పంచ్ లుస్వర్ణకుమార్, మౌనిక, వీవో అధ్యక్షులు వాణి, భారతి, శారద, వీవోఏలు సుదర్శన్, సునీత, నిర్మలతో పాటు మహిళలు, రైతులు పాల్గొన్నారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చీర్లవాంఛ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఆనాడు విద్యాబోధన చేసిన పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధముగా అప్పటి చిన్ననాటి రోజులు గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేసారు. జనసైన్యం సిటి


Hello... SULTANABAD
Now Neha Concept High School
Under the management of
Siddartha
GROUP OF SCHOOLS
EMPOWER. INSPIRE. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Narsaiahpalli, Mndl: SULTANABAD, Peddapalli District
90633 69083
30 YEARS
OF EXCELLENCE
SIDDARTHA
ADMISSIONS
OPEN
2026 - 27
Day & Residential
Sripal Reddy Dasari
Chairman
K.VISHWAKSEN
TELANGANA STATE
6th RANK
TOP SSC MARKS
592 /600
KARIMNAGAR DISTRICT
1st RANK
TOTAL STRENTH - 452
ABOVE 570 MARKS - 31
ABOVE 550 MARKS - 122
ABOVE 500 MARKS - 306
30 YEARS OF EXPERIENCE
ACADEMIC EXCELLENCE
IIT FOUNDATION
TRANSPORT
RESIDENTIAL
BHAGATHNAGAR
92906 69083
MANKAMMATHOTA
9205 69083
CHOPPADANDI
91778 69083
VIDYANAGAR
99128 69083
IVY CBSE HIGH SCHOOL
90946 12222

## తెలంగాణ రక్షణ సేన పార్టీ కఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గ్యాస్ ధరలు తగ్గించాలని వినూత్న నిరసన



**జనసైన్యం సిటి**

తెలంగాణ రక్షణ సేన పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తెలంగాణ ధర్నా చౌక్ లో గ్యాస్ ధరలు తగ్గించాలని వినూత్న నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ హరిప్రసాద్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఒకవైపు ఆడవారికి అండగా ఉంటామంటూ బూటకపు ప్రకారం చేస్తూ గ్యాస్ ధరలు పెంచి పాత రోజుల విధంగా కట్టెలు పోయే దిక్కు అయ్యే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలని కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. కరీంనగర్ లో స్థానిక తెలంగాణ చౌక్ లో ఈరోజు కట్టెల పొయ్యి మీద వంట చేసుకుని తమ నిరసనను తెలియజేశారు. మోడీ గారి ప్రభుత్వం వచ్చినప్పటినుండి గ్యాస్ ధరలను మూడు నెలలోనే మూడు విడతలుగా పెంచి బడుగు బలహీన వర్గాల నడ్డి విరిచే విధంగా పని చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించి నిరుపేద ప్రజలకు అండగా ఉండాలని వారు అన్నారు లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు చెన్నమల్ల చైతన్య, జిల్లా నాయకులు బుడిగె పరుశురాం గౌడ్, బసవేణి రాజేందర్, గాలిపెల్లి రత్నాకర్ చారి, జంగా ఆపర్ణ, కుతాడి రజిత, దాసరి అంజలి, లింగంపల్లి శ్రీనివాస్, కుతాడి పరుశురాం, నూతి సాయి చరణ్, శివసారం రాజ్ కుమార్, కొలిపాక గౌతమి, పల్లె శారద, గుగులోతు దివ్య, ద్యావ శారద, పూసాల పవన్ కుమార్, గుంజపడుగు పవన్ కుమార్, సబ్బు నాగరాజు, కొండపాక రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం



**జనసైన్యం సిటి**

ఇల్లంతకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపల్లి ఆవరణలో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28న ప్రారంభమై మే 7వ తేదీన ముగిసింది. వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు నిర్వహించిన 70 మంది బాలబాలికలు ఉదయం సాయంత్రం వేళలలో వాలీబాల్ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులందరికీ గ్రామస్తులు సీనియర్ క్రీడాకారులు దాతల సహాయంతో ప్రతిరోజు విద్యార్థులకు స్నాక్స్, టీషర్ట్స్ తో పాటు బాల్స్ అందిందించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు, ఇట్టి ముగింపు కార్యక్రమంలో ఈతరం యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లి వేణు,స్పోర్ట్స్ ఇంచార్జ్ కేశవేణి శ్రీనివాస్, మాజీ అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్ ఎంద్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారులు, బట్టు శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు

# జీవన యానంలో స్నేహం శ్వాస వంటిది



నేదునూరి కనకయ్య

## (జూన్8న జాతీయ ఉత్తమ స్నేహితుల దినోత్సవం)

కన్న వారితో కట్టుకున్న.వారితో తో బట్టువులతో చెప్పుకో లేని విషయాలను మిత్రులతో చెప్పుకోవడం స్నేహం గొప్పదనం కష్ట సుఖాల్లో అండగా ఉండేవారు నిస్వార్థంగా సాయం అందించే వారు నిజమైన మిత్రులు

స్నేహం అనేది వివరించడం కష్టం స్నేహం స్కూల్లో నేర్చుకునేది కాదు. స్నేహం యొక్క అర్థం నేర్చుకోక పోతే మీరు ఏమినేర్చుకోలేరు

అహల్లధం తో పాటు అనశీదాన్ని హాయిని ఇస్తుంది. కష్టాల్లో నేను ఉన్నాను అని బరోసా ఇస్తుంది. జీవన ప్రయాణంలో స్నేహం శ్వాస వంటిది. స్నేహం తీయనైనది.మనిషి జీవితంలో అమ్మ ప్రేమ మొదటి స్థానం స్నేహం రెండవ స్థానాన్ని దక్కించుకుంది.

స్నేహితులతో కలిసి వుంటే కలిగే సంతోషం సంతృప్తి ఆనందం విలువైనది.మార్కెట్లో కొంటె దొరకనిధి స్నేహశీ. స్వచ్ఛత నమ్మకం సత్యసందత మంచి ప్రవర్తన పారధర్శనికథ



"స్నేహం ఓ వరం స్నేహాని కన్న.మిన్న లోకాన లేదురా" అన్న మహాకవి వాక్య స్నేహం యొక్క ప్రాముఖ్యతను చాటుతుంది. స్నేహం అద్భుతమైంది .

నిజమైన మిత్రులకు ఉంచిన ఆస్తి లేదు . స్నేహానికి ఎల్లలు లేవు అది సరిహద్దులను చేరిపివేస్తుంది .మంచి మిత్రుడు తోడుంటే ఆయుధం ధరించినంత ధైర్యం ఉంటుంది. మనోధైర్యానికి మంచి మిత్రుడు తోడు నీడగా వుంటాడు. కల్లా కపటం ఎరుగని స్నేహం కలకాలం నిలిచి ఉంటుంది.

జీవితం స్నేహం జీవితమనే ఉద్యానవనం లో అందమైన పుష్పం స్నేహం. హృదయపు తలుపులను ఒక సారి తడితే మాధుర్యం అంతా హృదయములో గుబాలిస్తుంది. ప్రతిఫలాన్ని ఆశించని స్నేహ బంధం మొగ్గలా ప్రారంభమై మహా. వృక్షం లా ఎదిగి జీవితాంతం తోడునిస్తుంది.

ఇద్దరు వ్యక్తులకు ఇరువురి మనసులకు సంబంధించిన స్నేహం తర తరాలకు తీపిని పెంచుతుంది .

బంధాల పటిష్టత స్నేహం కుటుంబాల మధ్య ఆత్మీయత అనురాగం అభిమానం ఆదరణ గౌరవం పటిష్ఠమైన సంబంధాల ను బలోపేతం చేస్తుంది. సమ కాలిన సమాజం మార్పులకు కాలానికి అతీతంగా మైత్రి మధురిమ ను పెంచుతుంది

కష్ట సుఖాల్లో అండ స్నేహం

మహమూద్ అలీం

స్నేహం ఓ మధురానుభూతి. వయసుతో నిమిత్తం లేదు ఆట పాటలాడే బాల్యం నుండి వృద్ధాప్యం వరకు అందరిలో స్నేహ భావంతో వుంటుంది. స్నేహాను భూతిని అనుభవిస్తే తెలుస్తుంది. ఆస్వాదిస్తే అర్థం అవుతుంది. సృష్టి స్నేహం సృష్టిలో నా అనేవారు బంధువులు లేని వారు ఉంటారేమో కానీ స్నేహితులు లేని వారు ఉండరు. ఇంట్లో చెప్పుకోలేని సమస్యలు బాధలు స్నేహితులతో ఎటువంటి దాపరికం లేకుండా చెప్పుకొని మనసుకు కలిగిన ఒత్తిడిని తగ్గించూ కుంటారు ఓదార్పు పొందుతారు. జీవితాన్ని ఆశావహ దృక్పథం వైపు మళ్ళించే గొప్ప శక్తి స్నేహానికి వుంది.

,స్నేహం ప్రకృతి స్నేహం ప్రకృతి వంటిది. అధి తో కూడినపవిత్రమైన స్నేహం ఉండాలి .అలాంటి స్నేహం జీవితానికి ఆనందాన్ని ఇస్తుంది.

స్నేహితుల కోసం జూన్ 8 ఉత్తమ స్నేహితుల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఐ'రా'స సభ్యదేశాలు ఉత్తమ స్నేహం గురించి స్నేహితులతో గడిపిన సమయం జీవితములో స్నేహం విలువ స్నేహం నిర్వహించే బహుముఖ పాత్ర గుర్తించి స్నేహ సంబంధాల ప్రాధాన్యత.గురించి అవగాహన చైతన్యం కలిగించి ప్రపంచ దేశాల మధ్య స్నేహ సౌభ్రాతృత్వ సౌహార్ధతతో కూడిన శాంతి సహనం సంఘీభావం సామరస్య వాతావరణాన్ని సృష్టించి ప్రపంచ్చాన్ని వసుదైక కుటుంభ ఆవిర్భావానికి స్నేహితుల దినోత్సవం దోహద పడుతుందని ఆశిద్దాం.



## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ నూతనకమిటీ ఏర్పాటు



**జనసైన్యం సిటి**
రిజిస్ట్రేషన్ నంబర్ 158 /18 ఉజ్వల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఎజెండా కరీంనగర్ జిల్లాలో జనరల్ బాడీ కమిటీ చేయడం గురించి రాష్ట్ర కార్యదర్శి గొర్రె లక్ష్మక్క మరియు రాష్ట్ర సహాయ కార్యదర్శి బొగ్గుల జమున ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా లో నూతనకమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కమిటీ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి సలహాదారులుగా సంగెం లక్ష్మణరావుని మరియు జేసీ చైర్మన్ బొగ్గుల మల్లేషమును ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా లంక రామచంద్రిక కోశాధికారిగా ముదుసాని లత ప్రధాన కార్యదర్శిగా మంజుల ఉప అధ్యక్షులుగా పుష్ప వసంత మానస జిల్లాసహాయ కార్యదర్శులుగా మమత లత అశ్లేష రాజేశ్వరి మానస రేవతి లక్ష్మీ శోభ సునీత ఎన్నుకోవడం జరిగింది కరీంనగర్ జిల్లా అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ సభ్యులందరూ కలిసి విజయవంతం చేశారు.

## ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావుకు ఘన నివాళులు



కొడిమ్యాల, ( జన సైన్యం న్యూస్ )
ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, ప్రముఖ మీడియా దిగ్గజం రామోజీరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో ఆర్టీఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనాడు దినపత్రిక ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వాల దృష్టికి చేర్చడంలో రామోజీరావు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలుకు, ప్రజల్లో చైతన్యం కల్పించడంలో ఈనాడు పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అలాగే మార్గదర్శి సంస్థను స్థాపించి ఆర్థిక రంగంలో సేవలందించడంతో పాటు, అన్నదాత పత్రిక ద్వారా రైతులకు వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు అందించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడ్డారని కొనియాడారు. రామోజీరావు చేసిన సేవలు, సమాజాభివృద్ధికి ఆయన అందించిన కృషి చిరస్మరణీయమని, ఆయన అడుగుజాడలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అక్కపెల్లి రవీందర్ పేర్కొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ తండాలో ప్రత్యేక గ్రామసభ



**జనసైన్యం సిటి**
అక్కన్నపేట మండలంలోని సేవాలాల్ మహారాజ్ తండాలో సోమవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ జరుపుల సునీత రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామసభకు ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీఓ ప్రభాకర్ హాజరై గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత రాజు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని, అర్హులైన వారికి సామాజిక భద్రతా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై కూడా గ్రామసభలో చర్చ జరిగింది.
ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాము, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల పై ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమం



**జనసైన్యం సిటి**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మల్లె చెట్టు చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనల పై ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వాహనాదారులకు సూచించారు. మైనర్ లకు డ్రైవింగ్ కు వాహనాలు ఇవ్వకూడదని అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్ లు సరిపడ ప్రయాణీకులను మాత్రమే ఆటోలలో ఎక్కించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ మొగిలి నాయక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వెలుగుల వైపు మరో ముందడుగు




జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి చిన్నారి పాఠశాల బాట పట్టాలని, ప్రతి గ్రామం విద్యా వికాసానికి నిలయంగా మారాలని సంకల్పంతో రూపొందించిన "బడిబాట" ప్రచార గీతాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. అశ్విని తనాజీ వాకడే పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీఎన్. ప్రశాంత్ రెడ్డి గీతాన్ని కలెక్టర్ గారికి సమర్పించారు. ఈ గీతం కేవలం ఒక పాట కాదు; ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే ఒక విద్యా ఉద్యమం. ప్రతి బాలబాలికను బడిలో చేర్పించి, నాణ్యమైన విద్య అందించాలనే సందేశాన్ని ఈ గీతం హృదయాలకు చేరవేస్తుంది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా అశోక్ రెడ్డి , శ్రీనివాస్ వ్యవహరించారు. జడ్పీహెచ్ఎస్ ఒద్యారం పాఠశాలకు చెందిన పదవీ విరమణ పొందిన మాజీ మండల విద్యాధికారి శనిగు ప్రభాకర్ రావు కె.బి. శర్మ గరచయిత వెంకటేశ్వర్లు కృషితో ఈ గీతం రూపొందించబడింది. "ప్రతి ఇంటి నుండి ఒక అడుగు బడివైపు... ప్రతి గ్రామం నుండి ఒక అడుగు విద్యావైపు..." అనే సందేశంతో రూపొందిన ఈ గీతం జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమానికి స్ఫూర్తినిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడంలో కీలక పాత్ర పోషించనుంది. "విద్యే శక్తి... విద్యే భవిష్యత్తు... బడిబాటే ఆ భవిష్యత్తుకు బంగారు బాట" అనే సందేశంతో జిల్లాలోని తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి, తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యాశాఖ పిలుపునిచ్చింది. స్లోగన్:
"ప్రతి బిడ్డ బడిలోకి... ప్రతి కుటుంబం అభివృద్ధి వైపు!"

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి, సమస్యలు పరిష్కరించాలి




కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్పొరేటర్లు బండ రమణారెడ్డి , తోట అనిల్ , ఎన్నం లక్ష్మీ ప్రకాష్ , కర్రె పద్మ లు సోమవారం రోజున ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లు మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ఈనెల 15న ప్రారంభమవుతాయని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నగరంలోని అన్ని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధానంగా త్రాగునీరు , మరుగుదొడ్ల నిర్వహణ , విద్యుదీకరణ , తరగతి గదిలో మరమ్మత్తులపై , మధ్యాహ్న భోజన కిచెన్ షెడ్లు, రక్షణ గోడలు తదితర విషయాలపై అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా పాఠశాల ఆవరణలో భారీ వృక్షాల వల్ల ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని , రాబోయే వర్షాకాలం , ఈదురు గాలులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆ వృక్షాలను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. "కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై అధికారులు, విద్యాశాఖ వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు బిజెపి కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్రె పద్మ , బండ రమణారెడ్డి , తోట అనిల్ లు విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ వాటికలు ఏర్పాటు చేయాలి




మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీమతి సరస్వతి ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో పథకం 2026-27 సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ మరియు బేటీ బచావో – బేటీ పడావో నోడల్ అధికారి శ్రీమతి అశ్విని తనాజ వాకడే అధ్యక్షత వహించారు. సమావేశంలో బాలికల సంక్షేమం మరియు విద్య కోసం పథకం నిధులను ఎలా వినియోగించాలనే విషయంపై చర్చించారు. అలాగే వచ్చే సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ వాటికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. మిషన్ వాత్సల్య పథకం కింద గ్రామాల్లో ఉన్న అర్ఫాన్ మరియు సెమీ ఆర్ఫాన్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందిస్తున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం అమలులో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో కమిటీలను ఏర్పాటు చేసి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, సీడీపీవోలు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.